

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

6వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

గురువారం 17, ఏప్రిల్ 2025 16 పేజీలు

# సీతారామ డిజైన్‌పై భయాందోళనలు

మేడిగడ్డపై నియమించబడిన కమిటీ మినిట్స్

ఈనెల 4 సమావేశమైన సాంకేతిక సలహా సంఘం

పెండింగ్ అనుమతులపై రాష్ట్రానికి సూచన

కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ఉండాలి

నెలరోజుల్లోపు సిడబ్ల్యుసి అంచనా ఖరారు కావాలి

నదిలో నీటికేటాయింపుల మాటేమిటి

ముల్కలపల్లి ఉదంత నేపథ్యంలో ఆసక్తికర సమాచారం



**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక సీతారామా లిఫ్ట్-అలానే సీతమ్మసాగర్ రిజర్వాయర్ల డిజైన్లమీద ఏకంగా డిపార్ట్‌మెంటాఫ్ వాటర్ రిసోర్సెస్ కమిటీనే భయాందోళనలు వ్యక్తం చేయడం గమనార్హం. మేడిగడ్డ దుష్టాంత నేపథ్యంలో ఆ అధ్యయనానికి నయమింపబడ్డ టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ ఈనెల 4 వతేదీన హైద్రాబాద్‌లో సమావేశమై దీనిపై సుదీర్ఘంగా చర్చించింది. సమావేశ మినిట్స్‌లో ఈరెండు భారీ ప్రాజెక్ట్ నిర్మాణాల డిజైన్-భద్రతలపై అభ్యంతరాలను, అనుమానాలను వ్యక్తం చేయడం విశేషం. "కన్‌సర్న్స్అండ్ అప్రిహెన్షన్స్" అనే పదాలను సాంకేతిక సలహా సంఘం వారు నిర్మొహమాటంగా వాడారు. అందుకు బలమైన వాదనను సమావేశం ముందు పెట్టారు. సీతారామాలిఫ్ట్-సీతమ్మసాగర్ బరేజ్‌ల డిజైన్ "డ్యూసర్టిఫికెట్" జారీ సందర్భంలో సెంట్రల్‌వాటర్ కమీషన్ (సిడబ్ల్యుసి) దాన్ని "చెక్ చేయలేదని" జాతీయ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ కమిటీ అక్షేపించిన విషయాన్ని ఇక్కడ లేవనెత్తారు. రూ.19954.10 కోట్ల భారీ అంచనాలతో నిర్మించాల్సి ఉన్న మెగా ప్రాజెక్ట్‌ల విషయంలో ఈ వెరిఫికేషన్స్ అనివార్యమని వ్యాఖ్యానించారు. ఎవరైతే రాష్ట్రస్థాయిలో రెండు ప్రాజెక్ట్ నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నారో ఈ అథారిటీస్ విధిగా కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖలను సమన్వయం చేసుకుంటూ..ఏవైతే ఇంకా జాతీయ స్థాయిలో అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని సాధించుకోవాలని ఎడ్వయిజరీ కమిటీ సలహా ఇచ్చింది.

## సెంట్రల్ వాటర్ కమిషన్ వారు చెక్ చేయలేదట

ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమగ్ర చర్చలద్వారా ఈ మహత్తర కార్యాన్ని సాధించుకోవాలని, తద్వారా రెండు ప్రాజెక్ట్‌ల వల్ల ఎదురయ్యే పర్యావరణ సమస్యలను కూడా సాధ్యమైనంతమేర తగ్గించుకునేందుకు దృష్టి పెట్టాలని అడ్వయిజ్ చేశారు. సెక్రటరీ (డబ్ల్యుఆర్, ఆర్‌డి అండ్ జీఆర్) సిడబ్ల్యుసి తో చర్చలు జరిపి నెల రోజుల వ్యవధిలో అంచనాల అనుమతులు పొందాలని డ్యాం సేఫ్టీ డిజైన్‌లకు ఆమోదముద్ర వేయించుకోవాలని (డిజైన్ అంచనా ఖరారు)సూచించగా,

2వ పేజీలో...



# వడగండ్లతో.. కడగండ్లు

ఉరుములు, మెరుపులతో అకాల వర్షం

తడిసి ముద్దైన ధాన్యం

ఈదురు గాలులకు నెలకూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త;**

ఉరుములు,మెరుపులుఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి విద్యుత్ స్తంభాలు,భారీ వృక్షాలు నేలకులాయి. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి వడగండ్ల వానకు పంట పొలాల్లో చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న పంటలు తడిసి ముద్దయ్యాయి. వేగంగా వీచిన ఈదురు గాలులకు మొక్కజొన్న వరి పైర్లు నెలరాలి పోయాయి.చేతికి వచ్చిన పంటలు వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో మంగళవారం 186 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా వైరా లో 34.4,ఏన్కూరు లో 28,కొనిజర్ల లో 16.8,రఘునాథ పాలెం లో 11.2,కామేపల్లిలో

2లో..

# మార్కెట్ వర్గాలను కలవర పెట్టిన అకాల వర్షం

జాగ్రత్తతో తప్పిన భారీ నష్టం

తెల్లవారుజామున మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు

కొన్ని తడిసాయి

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన అకాల వర్షం ఖమ్మం వ్యవసాయ మార్కె ట్ వర్గాలను కలవర పెట్టింది. మిర్చి బస్తాలన్నీ 90 శాతం షెడ్ల కిందనే ఉండడంతో భారీ నష్టం తప్పింది. ఇదిలా ఉంటే తెల్లవారుజామున మార్కెట్కు వచ్చిన మిర్చి బస్తాలు దాదాపు రెండు మూడు వందల బస్తాలు పాక్షికంగా

9వ పేజీలో...

# పోలింగ్ స్టేషన్లలో.. డబ్బు మాయమైనట్టేనా?

నెలలు గడుస్తున్నా పోలింగ్ స్టేషన్‌కి పంపని దుస్థితి....


కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారంటూ ఆరోపణ...

ఆందోళనలో సంబంధిత అధికారులు

పట్టించుకోని అధికార యంత్రాంగం

**చింతకాని, ప్రభాతవార్త**

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆయా పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సిబ్బంది కి నిర్వహణ, బోజనాలు ఖర్చులను ఆనాడు ఖర్చుపెట్టినటువంటి ఐకేపీ, బి ఎల్ వో అధికారులు డబ్బులు కోసం



2లో..

# వడగండ్లతో.. కడగండ్లు

(మొదటి పేజీ తరువాయి..)

15.8,కారేపల్లి లో 13.8,తల్లడ మండలం లో 15.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.వేంసూరు మండలంలో మాత్రం ఈదురు గాలులతో పంట నష్టం జరిగింది కానీ చుక్క వర్షం కురవలేదు. అక్కడక్కడ చివరి దశలో ఉన్న పత్తి పంట సైతం నీటి పాలయ్యింది.వారం రోజుల వ్యవధిలో రెండు విడతలుగా కురిసిన అకాల వర్షానికి చేతికొచ్చిన పంటలు వర్షం పాలయ్యాయని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు.ప్రధానంగా ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద పాలేరు రిజర్వాయర్,సత్తుపల్లి ప్రాంతంలోని లంకా సాగర్,వైరా ప్రాజెక్ట్ కింద రబీ లో వరి, మొక్క జొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాలిపేరు, కిన్నెరసాని బోర్లు,బావులు,చెరువుల కింద ఆయా పంటలను సాగు చేస్తున్న రైతులను ఈ అకాల వర్షం నట్టేట ముంచింది.గోదారి పరివాహక ప్రాంతమైన భద్రాచలం,పినపాక,బూర్గం పాడు,కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో రబీలో సాగు చేస్తున్న పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.అలాగే కోసి కల్లాలలో ఆరబెట్టినా మిరపకాయలు తడిసి పోయాయి.మిరప తడవడంతో రంగు మరీ కొనేనాధుడు కారువవ్వుతారనే భయంతో రైతన్నలు మనోవేదనకు గురవుతున్నారు.భారీగా వీచిన ఈదురు గాలుల వల్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడం,కరెంట్ వైర్లు తెగిపోవడంతో ఉమ్మడి జిల్లాలో అంధకారం నెలకొంది.కూలివిద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ కు మరమ్మతులు చేసే పనిలో విద్యుత్ అధికారులు నిమగ్నమయ్యి ఉన్నారు.ఈదురు గాలులు,అకాల వర్షానికి దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యి ఉన్నారు.ఈ ఏడాది ఖరీఫ్ లో వరి, మొక్కజొన్న,పత్తి,మిరప పంటలను పండినప్పటికి వాటికి మద్దతు ధర కాదు కదా.. కనీస ధర కూడా పలకలేదు.ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్నప్పటికి ఎక్కువ శాతం రైతులు ఎక్కువ శాతం ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించారు.ఆయా ఖరీఫ్ పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టుబడులు సైతం రాక,రైతులు దివాళా తీశారు.రబీలోనైనా సాగు చేసి ఖరీఫ్ లో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలనే ఆలోచనతో ఉన్న అన్నదాతను అకాల వర్షం నట్టేట ముంచింది.దింతో ఖరీఫ్,రబీ లో సైతం రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

### ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి...

అకాల వర్షం వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణమే ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయా రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.తడిసి రంగుమరీనా ధాన్యం,మొక్కజొన్న,మిరప,పత్తి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిగిలిపోయిన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బ్యాంకుల నుంచి రుణాలు పొందిన రైతులకు రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# సీతారామా డిజైన్‌పై భయాందోళనలు

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రజలవనరుల సంఘం అందుకు అంగీకరించింది. సమావేశం ఆ నెల రోజులకు వాయిదా పడింది

### భద్రతకు ఆమోదం లేనట్లేనా

తాజా మినిట్స్ ద్వారా తెలుస్తున్నదేమంటే ఇంతదాకా ఈరెండు ప్రాజెక్టుల భద్రతా డిజైన్లు సిడబ్ల్యుసి పరిశీలను రానేలేదని తెలిపోతున్నది. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారి సమావేశమే దీన్ని ధవీకరించినప్పుడు ఇక ఇందులో ఊహాగానాలకు తావులేదు. భద్రతపై గ్యారంటీ ఏమిటనే సంశయాలకు ఇది మరింత బలాన్నిచ్చినట్లే కదా. 04.04.2025 తేదీన సమావేశం జరిగితే దీనికి వారం రోజుల ముందే ముల్కలపల్లి మండలంలో పూసుగూడెం-కమలాపురం పంప్ హౌస్‌ల మధ్యన ప్యాసేజ్ పిల్లర్ నేలకూలింది. పైగా ఇది ప్రధాన కాలువమార్గం. అంటే డ్యామ్‌సేఫ్టీ అథారిటీ అడ్వయిజరీ కమిటీ భయాందోళనలు వ్యక్తం చేసినట్లుగానే నిర్మాణాలన్నీ ఉన్నాయా అనే అనుమానాలు ఎవరికైనా సహజంగా కలుగుతాయి కదా. ఇన్నివేల కోట్లతో ఇంత పెద్ద స్థాయిలో నిర్మితమవ్వాల్సిన ప్రాజెక్టుల విషయంలో ఎంత నిర్లక్ష్యమో, ఎంత బాధ్యతా రాహిత్యమో తెలిపోవట్లేదా. దుమ్ముగూడెం మొదలుకుని చివరి పాయింట్ దాకా ఎత్తిపోతల నిర్మాణ లోపాలను సీరియల్‌గా అందించడం జరుగుతుంది.

### నదీ జలాల కేటాయింపు జరిగిందా లేదా ?

ప్రస్తుత అడ్వయిజరీ కమిటీ సమావేశంలోని మినిట్స్‌లో ఓ విషయాన్ని నొక్కి చెప్పారు. అదేమంటే "ఇంకా ఏదైనా పెండింగ్ అనుమతులున్నా కేంద్రంతో చర్చల ద్వారా సాధించాలని". దీంతో మరో కీలక అంశాన్ని ఇక్కడ ప్రస్తావించాలి. 11.08.2024 తేదీన రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ ఓ మాటన్నారు. సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటుగా సీతమ్మసాగర్ బరేజ్ అవసరాలకోసం గోదావరి నదినుంచి డ్రా చేయాల్సిన 67 టిఎంసిల నీటి కేటాయింపు అంశంలో కేంద్రజలవనరుల సంఘం తొందరగా నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ స్టేట్‌మెంట్‌ని ప్రముఖ పత్రికలు కొన్ని ప్రకటించాయి. అంటే ఆగష్టు-2024 వరకూ అసలు నీటి కేటాయింపులే లేవని దీన్నిబట్టి ధృవపడుతున్నది. ఆ తర్వాత అంటే గడచిన ఈ 7 మాసాల కాలంలో ఏమైనా ఎలొకేషన్స్ వచ్చాయేమో తెలియదు. తెలుసుకోవాలి. ఒకవేళ రాకపోతే మాత్రం అసలే అనుమతులూ లేకుండానే కోటాను కోట్ల ప్రజాధనం కేవలం కమీషన్లకోసమేననే ఆరోపణలు సహజంగానే వెల్లువెత్తుతున్నాయి. ఆమాట మనమనడం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఇరిగేషన్ మంత్రే అన్నారు కదా.

# పోలింగ్ స్టేషన్లలో డబ్బు మాయమైనట్టేనా....?

(మొదటి పేజీ తరువాయి..)

ఎదురుచూస్తున్న పరిస్థితి మండలంలో దాపురించింది ....చింతకాని మండలంలో 49 , బోనకల్లు మండలంలో 40 పోలింగ్ స్టేషను లు ఉన్నాయి... పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొన్నటువంటి సిబ్బందికి భోజనలు ఇతరత్ర ఖర్చులు నిమిత్తం ఆయ పోలింగ్ స్టేషన్లలో ఏకెపిసి అధికారులతో పాటు బిఎల్ఓ లు ముందస్తుగా ఖర్చులు నిర్వహణ పెట్టుకున్నారు ఎన్నికల గడిచి సంవత్సరం కావస్తున్న అట్టి డబ్బులను ఇంతవరకు పంచకపోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధి మంజూరు చేసింది... ఈ మధ్యలో ఆయా పోలింగ్ స్టేషన్ లకు అడ్వాన్స్ రూపంలో చింతకాని మండలంలో ఉన్న 49 పోలింగ్ స్టేషన్లో కు గాను మొత్తం 1,71,500 ఖర్చు పెట్టాగా దీనిలో అడ్వాన్స్ గా 73,850 రూపాయలు మధ్య కాలం లో ఇచ్చారు మిగిలిన 97,650 రూపాయలు పెండింగ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అట్టి డబ్బును కూడా మంజూరు చేసింది... అదే విధంగా బోనకల్లు 40 పిఎస్ లకు సంబంధించి 1,40,000 ఖర్చు మొత్తం కాగా అందులో అడ్వాన్స్ గా 61 ,250 రూపాయలు ఇచ్చారని మిగిలిన 7 8,750 రూపాయలు ఇంకా రావాలని ఈ డబ్బును రాష్ట్ర ప్రభుత్వం ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు మంజూరు చేసి నెలలు గడుస్తుంది కానీ ఆయా మండల పరిషత్ లకు మంజూరు చేసిన డబ్బుల్ని ఆయా పోలింగ్ స్టేషన్ లకు పంచడానికి అధికారులకు చేతులు రావడంలేదని వారు మండిపడుతున్నారు నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం అట్టి డబ్బులను పి ఎస్ లకు పంపకుండా జాప్యం చేస్తున్నారని అడుగుతుంటే కుంటి సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం పెట్టిన ఖర్చులు అమౌంట్ ఇవ్వకుండా జాప్యం చేయటం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆయా మండలాల పరిషత్తులో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లో ఖర్చుల డబ్బులను మొత్తం ఆయా పోలింగ్ స్టేషనులకు పంచలని వారు కోరుతున్నారు

### డబ్బులు వచ్చాయో... రాలేదో తెలియదు...
### ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు

పోలింగ్ స్టేషన్ లలో విధులు నిర్వహించిన ఎన్నికల సిబ్బందికి అయినటువంటి ఖర్చు సంబంధించిన డబ్బులను మండల పరిషత్ కొచ్చి నెలలు గడుస్తున్నా గాని ఆయా పోలింగ్ స్టేషన్లలో పంచలేదని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావుని వార్త వివరణ కోరగా ఆ డబ్బులు ఎప్పుడో వచ్చాయో లేదో తెలియదని వస్తే ఎప్పుడో పంచే వాళ్లే కదా దానిపై పూర్తిస్థాయి తెలుసుకుంటానని వారు తెలిపారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను అభినందించిన ఏఎస్పీ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోదెం వంశీ, మే 5 నుండి 12 వరకు డేహ్రాడన్ లో జరిగే ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున ఎంపికైన సందర్బంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు కైవసం చేసుకున్నందుకు కొనియాడారు. కాగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డివి




శంకర్రావు, గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణలో మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించినందుకు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ తన తండ్రికు కూడా నాలుగు సంవత్సరాల క్రితం గుండెకు వాల్వ్ రీప్లేసెమెంట్ అయ్యి విశ్రాంతి తీసుకుంటున్న విషయం గుర్తు చేస్తూ, డీవీ శంకర్రావు సాధించిన విజయాన్ని తన తండ్రితో పంచుకుంటానని తెలియచేసారు.బైపాస్ సర్జరీ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ కొట్టించిన జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని,అసోసియేషన్ సభ్యులను కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ డా.శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తోటమళ్ళ సుధాకర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటమళ్ళ సుధాకర్ ఇటీవల గుండెపోటుకు గురవ్వడంతో ఆ పార్టీ ఆర్గనైజర్ కార్యదర్శి పూజారి సూర్యచంద్రరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. సుధాకర్ యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనుబాబు, జీరి సత్యనారాయణరెడ్డి, సీపీయం పార్టీ నాయకులు తెల్లం ధర్మయ్య పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో కులవివక్షత అంటూ విద్యార్థిని సెల్ఫీ వీడియో

## -రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎంపై విద్యార్థిని ఆరోపణలు

## -విద్యార్థిని ఆరోపణలపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలంటున్న విద్యార్థి సంఘాలు, ఆదివాసీ సంఘాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని సెల్ఫీ వీడియోపై దుమారం లేసింది. ఆశ్రమ పాఠశాల హెచ్ఎం కులవివక్ష చూపిస్తూ తరుచూ తిడుతున్నాడని, మానసికంగా బాధలు అనుభవిస్తున్నామంటూ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి విద్యార్థిని ఒక సెల్ఫీ వీడియోను విడుదల చేసింది. ఈ సెల్ఫీ వీడియోపై దుమ్ముగూడెం మండలంలో దుమారం రేపింది. దీనిపై తగిన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ కొన్ని విద్యార్థి సంఘాలు, ఆదివాసీ సంఘాలు, ఐటిడిఏ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఆశ్రమ పాఠశాలలోనికి అబ్బాయిలు చొరబడిన సంఘటనలో కూడా ఎటువంటి చర్యలు లేవని ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కూడా ఆశ్రమ పాఠశాలలో పలు సంఘటనలు జరుగుతున్నాయంటూ ఆదివాసీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసీ విద్యార్థినిల సమస్యలను గుర్తించి విద్యార్థినిని విడుదల సెల్ఫీ వీడియోలో ఉన్న ఆరోపణలపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### -ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వివరణ

రామచంద్రునిపేట ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విడుదల చేసిన సెల్ఫీ వీడియోపై పాఠశాల హెచ్ఎం రాములును ప్రభాతవార్త వివరణ కోరగా కావాలనే నాపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఆశ్రమ పాఠశాల వద్దే ఉంటూ పాఠశాలలో విద్యార్థులకు మెనూ సక్రమంగా అందేలా సిబ్బంది డ్యూటీలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నందున తనపై కావాలనే లేనిపోని ఆరోపణలు చేపిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు వివరణ చేశారు.

# నాకు ప్రాణహాని ఉంది .. రక్షణ కల్పించండి మహాప్రభో ..!

## -పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి

**కారేపల్లి, ప్రభాతవార్త :**

నాకు బోడ అశోక్ అనే వ్యక్తితో ప్రాణహాని ఉంది ... నాకు రక్షణ కల్పించండి మహాప్రభో అంటూ కారేపల్లి స్టేషన్‌లో ధారవత్ వీరన్న అనే వ్యక్తి వాపోయాడు. ఈ మేరకు ఎస్‌హెచ్‌వోకు ఫిర్యాదు పత్రం అందజేశాడు. ఫిర్యాదులో ఈ విధంగా పేర్కొన్నాడు ...

22.02.2022న బోడ అశోక్ అనే వ్యక్తి సుమారు 20 మందితో నన్ను చంపడానికి ప్రయత్నించాడని, అట్టి విషయంలో ఇల్లందు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించగా నాటి ఇల్లందు ఎస్‌హెచ్‌వో ఇరువురిని కలిసి మెలిసి ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చాడని, అట్టి విషయంలో ప్రముఖ న్యాయవాది దగ్గర ఇరువురి ఒప్పందం పత్రం కూడా రాసుకున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఏప్రిల్ 04వ తేదీన నేను వార్త పత్రికలో నా పొలంకు ఇటుక బట్టీలలో నుంచి వస్తున్న వాయుకాలుష్యం కారణంగా చేతికి పంట రావడం లేదని వార్త రాశానని, అలాగే తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశానని, అట్టి విషయంలో బోడ అశోక్ అనే వ్యక్తి ఈ నెల 6వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో నాకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని, చంపుతానని బెదిరించాడని వాపోయాడు. ఈ నెల 16వ తేదీన సాయంత్రం 4.36 గంటలకు తీవ్ర దుర్భాషలాడుతూ అందరి సమక్షంలో నువ్వు ఇల్లందు నుంచి ఎలా ఇంటికి వస్తావో నేను చూస్తానని అందరి ముందు బెదిరిస్తూ కారులో నుంచి ఏదో ఆయుధం తీయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారని పేర్కొన్నాడు.

2020లోనే నిన్ను చంపాల్సింది .. అయినా నువ్వు బతికావు .. ఇప్పుడు నిన్ను ఆ దేవుడు కూడా కాపాడలేడు.. ఎప్పటికైనా నీ చావు నా చేతిలోనే ఉంది అని బూతులు తిడుతూ రెండు రోజుల్లో నిన్ను చంపుతానని శపథం చేశాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# పంచాయతీ అధికారి, సిబ్బందిపై జరిగిన దాడిపట్ల ఖండన

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

పట్టణంలోని చర్ల రోడ్డు గురుకుల పాఠశాలకు వెళ్లే మార్గం మురుగునీరు చేరడంతో కళాశాల సిబ్బంది ఐటిడిఏ పిఒకు ఫిర్యాదు చేయడంతో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పూడిక తీస్తున్న క్రమంలో డ్రైనేజీ పై అక్రమంగా కట్టిన కట్టడాన్ని తొలగిస్తున్న గ్రామపంచాయతీ అధికారి, సిబ్బందిపై స్థానిక హోటల్ సిబ్బంది దాడి చేయటాన్ని ఉద్యోగుల జేఏసీ పక్షాన స్థానిక టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ డేక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పసుపర్తి, సీనియర్ నాయకుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌లు తీవ్రంగా ఖండిస్తున్నామని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తమైతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని, ప్రజలకోసం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వ ఉద్యోగులు పట్ల ఈ రకంగా కొంతమంది దుండగులు ప్రయత్నించడం అప్రజాస్వామ్యమని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూషణం మాట్లాడుతూ ... విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం చాలా హేయమైనా చర్య అని, ఉద్యోగస్తులు ప్రజా సేవకులను వారి పట్ల కొంతమంది స్వార్థపరులు ఈ విధంగా ప్రవర్తించడం అమానుషం అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి పునరావృతం కాకుండా ఉండే విధంగా ప్రభుత్వం మరియు రక్షణ శాఖ గట్టి చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలు తెలియజేశారు.

# అంగన్‌వాడీ సెంటర్‌లో ఘనంగా పోషణపక్షోత్సవం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**




దుమ్ముగూడెం మండలం సీతారాంనగరంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం పోషణపక్షోత్స వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోషణపక్షంలో భాగంగా తల్లికి అవగాహన కార్యక్రమం 1000 రోజుల గురించి చెప్పారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. అదేవిధంగా పౌష్టికాహారం కోసం ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు బాలమృతం కోసం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, అంగన్‌వాడీ టీచర్స్ ఎన్.వీరమని, జి.విజయకుమారి, ఎం.భారతి, వి.పార్వతి, నాగమణి, పద్మావతి, ఆశా వర్కర్ స్వరూప, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, స్త్రీలు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎడమ కంటి

**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మందడి అనిల్ కుమార్ యాదవ్ ను పినపాక నియోజకవర్గం యువజన నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి లడ్డు, తలంబ్రాలను అందించారు. పలు అంశాలను చర్చించారు.



## నేరాలు-దారుణాలు

# కుక్కల స్వైరవిహారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16 :**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఇటీవల శేషగిరినగర్‌లో ఓ బాలునిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని, అదేవిధంగా కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకులు రహీంపాషాపై కుక్కలు దాడి చేయగా ఆయన కాలికి తీవ్ర గాయమైంది. కుక్కలు ఎక్కువ అవడంతో భయం గుప్పిట్లో జీవిస్తున్నామని, మున్సిపాలిటీ అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రహదారి ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



**దమ్ముపేట, ఏజెన్సీ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

అశ్వరావుపేట ఖమ్మం జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. దమ్ము పేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం దమ్ముపేట మండలంలోని గట్టు గూడెం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో లారీ డ్రైవర్ యమున కుమార్ (33) మృతి చెందాడు. మృతుడిది జార్ఖండ్ రాష్ట్రం. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిగూడెం నుండి టైల్స్ లోడ్ తో హైదరాబాద్ వైపు వెళుతుండని సత్తుపల్లి వైపు నుండి మొక్కజొన్న లోడ్ తో రాజమండ్రి వైపు వెళుతున్న లారీ గట్టు గూడెం వద్ద ఎదురుగా వస్తున్న లారీ నీ ఢీకొనడం తో యమున కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయాలైన మరో లారీ డ్రైవర్ నరసింహారావును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# అప్పుల బాధతో మాజీ ఎంపీటీసీ ఆత్మహత్య

**దమ్ముపేట ఏజెన్సీ ఏప్రియల్ 16 ప్రభాతవార్త :**

అప్పుల బాధ తాళలేక మాజీ ఎంపీటీసీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం జరిగింది. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి శ్రీను ( 46 )కౌలు వ్యవసాయం చేస్తున్నాడు. వ్యవసాయంలో అప్పుల భారం బాగా పెరిగి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సహకరించండి

**-రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి చోటు కల్పించరూ...!**

**-అధికారులు దయ చూపరా...**

**-ప్రెస్ మీట్ లో అంబేద్కర్ కమిటీ వెల్లడి**



**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు గత రెండు నెలల నుంచి ఇబ్బందులు పడాల్సి వస్తుందని అంబేద్కర్ కమిటీ ఆవేదన వెళ్లబుచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ప్రభుత్వ స్థలం ఉన్నా.. ఆ స్థలంలో ప్రతిష్ఠించడానికి కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని, అదే స్థలంలో అక్రమంగా వేరే నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించే విషయంలో ఎన్నిసార్లు దళిత సంఘాలు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఆ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగానైనా లేదా ప్రైవేట్ స్థలంగానైనా గుర్తించమని కోరినా ఇంతవరకు ఏ విధంగానూ స్పందించలేదని ఆరోపించారు. తమ స్వలాభం కోసం స్థలం అడగట్లేదని రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేయాలని పదేపదే అధికారులను కోరిన ఎందుకు తాత్సారం చేస్తున్నారో అర్థం కావట్లేదని వారన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఆ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న ఇదే విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించకపోవడం బాధ కలిగిస్తుందని వాపోయారు. ఈ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని దీనిపై కలెక్టర్ స్పందించి ఆ స్థలాన్ని అంబేద్కర్ విగ్రహానికి కేటాయించాలని పత్రిక ముఖంగా కోరుతున్నామన్నారు. అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠించడానికి మేము ప్రయత్నిస్తుంటే మాపై భౌతిక దాడులకు దిగుతున్నారని తమకు రక్షణ కల్పించాలని కోరారు. దళితులుగా తమకు సారపాక పరిధిలోని విజయనగరం ,గాంధీ నగరం, భాస్కర్ నగరం ,తదితర ప్రాంతాలకు ప్రధాన కేంద్రంగా ఈ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠించాలని మేము చేసే ప్రయత్నాన్ని కొందరు అక్రమంగా అడ్డుకుంటున్నారని భౌతికంగా దాడులు చేస్తున్నారని ఈ దాడులను ఆపి వెయించి అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టే విధంగా అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ కన్వీనర్ ఇరుగు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు, కోకన్వీనర్ తుమ్మల కిరణ్, కోశాధికారి కొట్టే అనిల్, కార్యదర్శి సూదిపాక పున్నయ్య, సహాయ కార్యదర్శి సూదిపాక ఈశ్వర్ గంటా మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులు గాడిద రాంబాబు, కాకటి కొండయ్య, కొత్తపల్లి కోటేశ్వరరావు, గంట సాయికుమార్ ,కేసరి శ్రీను, చేపూరి ఈశ్వర్ ,జిలుగుదాసు, గాడిద మోహన్ రావు, మేక శేషమ్మ, వెంకటేశ్వర్లు, లాలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రగళ్ళపల్లి పల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌కి వెంటనే నిధులు విడుదల చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్‌లోని యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ఈరోజు నుండి వారం రోజుల వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్యారెంటీలలో రెండు గ్యారెంటీలే అమలు అమలు జరుగుతున్నాయని, అందుకని ఇంటింటికి వెళ్లి సర్వే చెయ్యాలని పిలుపునిచ్చారు. సర్వే అయినా అనంతరం గ్రామపంచాయతీలు పరిధిలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా అక్కడ పరిష్కారం కానీ సమస్యలపై మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలో సిపిఎం పార్టీని పూర్వ వైభవం తీసుకుని రావాలని ప్రతి కార్యకర్త నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావలసినటువంటి అవసరం ఉందని సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులు లేని లోటు ఈ మండలంలో కనిపిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దుమ్ముగూడెం మండలం లో సీతారామ ప్రాజెక్టు పూర్తికాకోకుండానే గోదావరి అవతలొడ్డున గండి కొట్టడం వలన దుమ్ముగూడెం మండల నికి మంచినీటి ఎద్దడి వచ్చే అవకాశాలు ఉన్నాయని మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్ల వస్తున్న ఈ సంవత్సరం ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు, ఏనాడు దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి దగ్గర నీళ్లు ఎప్పుడు తగ్గలేదని ఈ సంవత్సరం తగ్గిపోవడానికి కారణం ఆ గండి కొట్టడం వలన ఈ సమస్య ఏర్పడిందని ప్రభుత్వాన్ని అధికారులకు మంత్రులకు సూచన చేశారు, ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కి నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వెంటనే నిధులు కేటాయించి పనులు వెంటనే ప్రారంభించాలని ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని మంత్రులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి లమంచి రవికుమార్, కొల్లగాని బ్రహ్మాచారి ,మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ, కాక కృష్ణ, సోడె రాంబాబు, పూనెం శోభారాణి, కల్లూరి దేవి, వర్స చిన్నారావు, పెనుబల్లి ప్రసాద్, అహ్మద్ హుస్సేన్ ,అబ్బా చిన్నారావు, పాయం హరిబాబు, సోయం కనకారావు, కోడి వీరస్వామి, అపక రంగయ్య, మడివి అర్జున్, బిల్లా ముత్యాలరావు, ముర్రం వెంకటేశ్వర్లు, కొర్స నాగరాజు, ధర్మయ్య, పాండు అచ్చిరాజు, గట్టుపల్లి వెంకటేశ్వర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని జీపీ ఈవోకు వినతి



**సారపాక, ప్రభాతవార్త :** సారపాక మేజర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్ళి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కార్యనిర్వహణ అధికారి మహేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ .. సుందరయ్య నగర్లో ఇంటి నెంబర్లు, మంచినీళ్ల సమస్య, కరెంటు సమస్య, రోడ్లు డ్రైనేజీలు సమస్యల పైన అధికారులు స్పందించాలని కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సారపాక ప్రాంతంలో మంచినీళ్ల సమస్య తీవ్రంగా ఉందని సుందరయ్య నగరంలో అనేక పోరాటాలు ఫలితంగా కొన్ని విజయాలు సాధించుకోవడం జరిగిందని, ఇంకా సాధించాల్సినవి ఉన్నాయని, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు ద్వారా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, ఎస్కే అబిదా, కనకం వెంకటేశ్వర్లు, మరియమ్మ, కే.నాగమణి, సాధిక, చంద్ర, అర్జున్ రావు, వై.చంద్రయ్య,రాధా, సాహేదా, రామ, టీబీ, బి.పద్మ, చొక్కా లక్ష్మి, ఎం లత, షకీరా, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో క్షయ వ్యాధిపై అవగాహన,వైద్య శిబిరం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భద్రాచలంలోని ప్రత్యేక సబ్ జైలు ప్రాంగణంలో సబ్ జైలర్ జిడుగు ఉపేందర్ అధ్యక్షతన ఆక్టివ్ టిబి కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీపీఎం/పీఏస్ఎం కో.ఆర్డినేటర్ జక్కుల సోమయ్య మాట్లాడుతూ.. క్షయ వ్యాధి లక్షణాలను వివరించారు. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధిగ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల రూ.1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం క్షయ వ్యాధి అనుమానితులకు ఎక్స్రే పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఈపీ కీ స్టాఫ్, ఏపీఎఫ్ కో.ఆర్డినేటర్ టీబీ అలెర్ట్ ఇండియా ఎన్‌జీవో వెంకటేశ్వర్లు,ఎక్స్ రే టెక్నీషియన్ సాయి కృష్ణ పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డు, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వరంగల్ సభ జయప్రదం కొరకై కర్ర మిల్లులో పనిచేసిన బిఆర్ఎస్ నాయకులు



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :** ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ జయప్రదం కొరుతూ నిధుల సమీకరణ కొరకు భద్రాచలం పట్టణంలోని రామదాసు సామిల్లు లో భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూలి పనులు చేశారు. వరంగల్ సభ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ అట్టి సామిల్లు యజమాని తుమ్మలపల్లి ధనేశ్వరరావు కొంత నిధిని పార్టీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్,అంబటికర కృష్ణ, చిట్టి మల్ల అనిల్, కొలిపాక శివ,ఎస్కే అబ్దుల్ ఖాదర్, నాగ సాయి మహిళా నాయకులు సలోమీ, తెల్లం రాణి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాలు



**సారపాక, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింత తల్లులకు, చిన్న పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించనున్నారు. బుధవారం తాళ్ళగుమ్మూరు, కోయగూడెం పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ సక్కుబాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... పోషణమాసంలో ప్రతీ అంగన్వాడీ కేంద్రాలనందు గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన్న వేడుకలు నిర్వహించడం, తల్లులకు, పిల్లలకు, గర్భిణీ లకు, బాలింతలకు పోషకాహారం లోపం లేకుండా వారు తీసుకునే ఆహారంతో సంపూర్ణంగా ఆరోగ్య వంతంగా ఉండాలని ఈ కార్యక్రమాల ద్వారా పోషకాహారం తీసుకొని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.తద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పుట్టబోయే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతంగా పుడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనసూర్య, క్రుష్ణవేణి, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయానికి శునకాల బెడద..

## - శునకాలను చూసి బెదిరిపోతున్న మహిళ ఉద్యోగస్తులు..
## - కుక్క కాటుకు గురయ్యే ప్రమాదం లేకపోలేదు..

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 16 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి శునకాల బెడద తప్పేలా లేదు. పలు జిల్లా శాఖల కార్యాలయాలు కు నిత్యం ప్రజలు, కిందిస్థాయి ఉద్యోగులు (సమీకృత కార్యాలయం భవనానికి )కలెక్టరేట్ కార్యాలయానికి రాకపోకలు సాగిస్తుంటారు. గ్రౌండ్ ఫ్లోర్ ప్రవేశం వద్ద ఏర్పాటుచేసిన బయోమెట్రిక్ పరికరం వద్ద శునకాల గుంపు గుమ్మిగూడి ఉండడంతో అటువైపుగా వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి, మరి ముఖ్యంగా మహిళలు కుక్కలు భయపడి చుట్టూ తిరిగి వెళ్లడం లేదా



మెట్ల ద్వారా పై అంతస్తు నుంచి వెళ్లాల్సిన పరిస్థితి కనబడుతుంది. కుక్కల దాడిలో ఎవరు గాయాలపాలు కాకముందే కార్యాలయ కాపలా సిబ్బంది తగు చర్యలు తీసుకొని కుక్కల నియంత్రణ చేపడితే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సీఎంవోను కలిసి విన్నవించిన కాంట్రాక్టు కార్మికులు

**కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని, రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని, వారికి మెరుగైన వైద్యం, సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, విజయ్, రమేష్, రాంబాబు, లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మరల సర్వేతో గందరగోళపడుతున్న ప్రజలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:**



ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం అధికారులు మరల సర్వే చేస్తుండడం దేనికని సేవ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రశ్నించారు. సర్వేపై అధికారులు ఇది కేంద్ర ప్రభుత్వ యాప్ సంబంధించిందని కొంతమంది మరల రీ సర్వే చేస్తున్నామని కొంతమంది చెప్తుండడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల జాబితా ప్రకటించి అందులో నుంచి అర్హుల జాబితా ప్రకటించడంలో కాలయాపన దేనికోసమని ఆయన అన్నారు. వార్డుల్లో కొంతమందికే అధికారులు ఫోన్లు చేస్తుండడం వెళ్లి వివరాలు సేకరిస్తుండడంతో ప్రజలు గందరగోళపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ అర్హులు అవకాశం ఇస్తే నిరుపేదలతో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా ప్రయత్నం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# నేషనల్ కమిషన్ ఫర్ ఎస్సీని కలిసిన ఆంతోటి నాగేశ్వరరావు

**కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:**




నేషనల్ కమిషన్ ఫర్ ఎస్సీ న్యూఢిల్లీ లోక్ నాయక్ భవన్‌లో ఉదయం హానర్ బుల్ వద్దేపల్లి రామచంద్రను మర్యాద పూరనంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నుంచి ఆంతోటి నాగేశ్వరరావు పూల బొకే అందించారు. భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 135 జన్మదిన సందర్భంగా న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన "జర్నీ ఆఫ్ ది 75 ఇయర్స్ కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా" అనే ఈవెంట్ మీద భారత్ మండపం ఆడిటోరియం 2 న్యూఢిల్లీలో నేషనల్ కమిషన్ ఫర్ ఎస్ సి ఆధ్వర్యంలో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సెమినార్కు సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపునుండి తమకు ఆహ్వానము పంపించినందుకు కమిషన్ చైర్మన్ కిషోర్ మక్కువన్న, చీఫ్ గెస్ట్ వీరేంద్ర కుమార్, హానేబుల్ మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆఫ్ ఎన్ఫోర్మెంట్, గెస్ట్ ఆఫ్ హానర్ అర్జున్ రామ్ మేఘవాల్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఇన్చార్జి లా అండ్ జస్టిస్ అండ్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ అండ్ పార్లమెంటరీ ఎఫైర్స్ , వద్దేపల్లి రామచంద్రలకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బందెల విజేందర్, మొగిలిపాక రవికుమార్, బ్రాంచ్ నెంబర్ కొత్తగూడెం చెరిపెల్లి నాగరాజు, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొత్తగూడెం తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ సెక్రటరీని మర్యాదపూర్వకంగా ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:**



తెలంగాణ సెక్రటేరియట్ లోని సీఎం పేషి లో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

# కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఘన సన్మానం

## - అంబేద్కర్ జయంతి వేడుకల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్

**కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:**



బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలని అత్యంగా ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మరియు దళిత సంఘాలు ఆధ్వర్యంలో శాలువ, గజ మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జీబి.శౌరి, దళిత సంఘుల నాయకులు మాట్లాడుతూ... కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వందలాది మందితో కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లోఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 8 లక్షలకు పైగా సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ తోడ్పాటుతో బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నిచ్చెనను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విదంగా అంబేద్కర్ భవన్ కి నిధులు కేటాయించి సంఘాల ద్వారా అంబేద్కర్ భవన్ ను ఉపయోగంలోకి తేవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జెబీ శౌరి, కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, తాండ్ర వెంకటేశ్వర్లు, హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, కాకెళ్ళి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, సబ్బారావు నాగేందర్(బుస్సి), చదలవాడ సూరి, కూరపాటి రవీందర్, మందా సాంబయ్య, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపట్టాల హామీ ఏమైంది!!

## - ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

**కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:**



జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇంటి పట్టాలు ఇస్తానని ఎంఎల్ఏ గారు ఇచ్చిన హామీ ఏమైందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు?. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 16 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు, అమ్మకాలు జరగక ప్రజలు ఆర్ధికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, నున్న శివ చౌదరి, పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం: ఎమ్మెల్యే జారె





**చంద్రుగొండ ప్రభాతవార్త :**

అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు చంద్రుగొండ మండలంలోని పలు పాఠశాలలో బుధవారం మీ ఎమ్మెల్యే మీ పాఠశాల అనే కార్యక్రమంలో భాగంగా ఇందిరా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ ను తీసుకొని నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు చక్కని ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి అన్నారు మండలంలోని 16 పాఠశాలను ఆయన సందర్శించి జరిగిన పనులను పరిశీలించారు పలువొట్ల అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించి చిన్నారులతో మాట్లాడారు పలు పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వండుతున్న కూరలను ఆయన రుచి చూసినారు అనంతరం మండలంలోని మహమ్మద్ నగర్ అంగనవాడి కేంద్ర భవనానికి .పాఠశాల భవనానికి నిధులు మంజూరైనట్టు తెలిపారు అదే విధంగా రావికంపాడు గానుగపాడు సుంకర బంజర టేకుల బంజర పాఠశాల కాంపౌండ్ వాల్స్ మంజూరైనట్లు తెలిపారు మిగిలిన పాఠశాలలు కు అమ్మ ఆదర్శ పథకం కింద నిధులు మంజూరు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలోని తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంఈఓ లీ సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులు బొజ్జ నాయక్ సారేపల్లి శేఖర్ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి సురేష్ ఫజల్ బక్షి తదితరులు పాల్గొన్నారు.

# రాసూరి శంకర్ మృతికి సంతాపం



**రుద్రంపూర్, జనవరి 16 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో మిత్రులు, ఉద్యమకారుడు, లేబర్ కాంట్రాక్ట్ యూనియన్ ప్రెసిడెంట్, రాసూరి శంకర్ మాజీ వైండింగ్ ఇంజన్ ఆపరేటర్ పి.వి.కే5 షాఫ్ట్ నందు విధులు నిర్వహించి గత నెలలో మెడికల్ ఇన్ వ్యాల్యుడు అయ్యారు. ఆయన మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఏరియా వర్క్ షాప్ ఐ ఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ మధు కృష్ణ మరియు వర్క్ షాప్ ఉద్యోగులందరూ పాల్గొని మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వై.రవి, బి వెంకట్రావు,యు.రమేష్ బాబు, రోషన్, ఎస్డి యాకుబుద్దీన్, బ్రాంచ్ సెక్రటరీ ఎం. అశోక్, ఆర్గనైజేషన్ సెక్రటరీ సంఘవీర ఐమన్స్, వెంకట్ స్వామి, నాయకులు, సముద్రాల శ్రీనివాస్, జయరాజ్, చందులాల్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, బింగి గోపాల్, శ్రీమన్నారాయణ, బాబర్ పాషా, కరీం, సామ్యూల్, సుధాకర్, శ్రీకాంత్ శర్మ, రవికుమార్, కృష్ణ, ప్రసాద్, బాబుద్దీన్, బెల్లంకొండ, సమ్మయ్య, కర్ణాకర్, కిరణ్, కొప్పుల కుమార్, దుర్గా ప్రసాద్, గౌరీ వరప్రసాద్, ఖాజా పాషా, తాహెర్ అలీ బేగ్, ఎస్ కే రియాజ్, ఆధార్, మురళి, ప్రభాకర్, నరేష్, మోహన్, ప్రవీణ్, మహేష్, టిఆర్ఎస్ రాజు, కనకయ్య, రాజయ్య, అస్గర్ అలీ, కిషన్, ముజాహిద్, నరేష్, రమేష్, మల్లికార్జున్, పరశురాం, కేజీ శ్రీనివాస్, బండి సంపత్, రాజ్ కుమార్, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్, డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు..

# అర్ధరాత్రి అకాల వర్షం - అన్నదాతలకు అపార నష్టం

**- ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోలు**

**కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



కారేపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టం కలిగించింది. చేతికి అంది వచ్చిన మొక్కజొన్న, వరి పంట నేల వాలడంతో పాటు, మామిడి కాయలు నేలరాలాయి. రైతులు కల్లాలలో ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయింది. ఆకస్మాత్తుగా అర్ధరాత్రి వర్షం ప్రారంభం కావడంతో రైతులు హడావిడిగా టార్పాలిన్ పట్టాలు వెతికి కప్పేలోపే వర్షం దంచి కొట్టడంతో కల్లాలలో ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయింది. మాణిక్యారం గ్రామానికి చెందిన ధారావత్ హద్య, వశ్యా నాయక్, బాదావత్ బిచ్చం, భూక్య నాగులతో పాటు మరికొందరు రైతులకు చెందిన సుమారు 20 ఎకరాలలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట అకాల వర్షంతో నేలకొరిగింది. దీంతో తమకు 10 లక్షల వరకు నష్టం సంభవించిందని మొక్కజొన్న రైతులు వాపోయారు. అదే గ్రామానికి చెందిన కుణుసోత్ వెంకట్రాం, భూక్య మధు, అజ్మీరా రమేషు లతోపాటు మరికొందరు రైతుల కల్లాలలో ఆరబోసిన సుమారు 100 క్వింటాళ్ల మిర్చి తడిసి ముద్ద కావడంతో, తమకు అపార నష్టం సంభవించిందని ఆ రైతులు గొల్లుమంటున్నారు. అదేవిధంగా పాత కమలాపురం గ్రామానికి చెందిన మాజీ రైతు బంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్ తో పాటు అదే గ్రామానికి చెందిన వైకుంఠం వెంకటేశ్వర్లు, కట్ల శ్రీను అనే రైతుల కల్లాలలో ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయింది. దీంతో తమకు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లందని మిర్చి రైతులు ఆవేదనగా తెలిపారు. అదేవిధంగా ఉసిరికాయలపల్లికి చెందిన పలువురు రైతుల యాసంగి చేతికి అంది వచ్చిన వరి పంట అకాల వర్షానికి నేల వాలడంతో తమకు పది లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు ఆవేదనగా తెలిపారు. అంతేకాకుండా చీమలపాడు, కొమ్ముగూడెం, బాజుమల్లాయి గూడెం, గేట్ కారేపల్లి, తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతుల మిర్చి, మొక్కజొన్న, వరి పంటలు తడిసి నేలవాలడంతో తమకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి తమకు అపార నష్టం సంభవించిందని, అందుకు ప్రభుత్వం వారు తమను ఆదుకోవాలని మొక్కజొన్న ,మిర్చి, వరి పంటల రైతులు దీనంగా వేడుకుంటున్నారు.






# హైదరాబాద్‌లో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి

**- పిఓడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి**

**ములకలపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో మే 7 నుండి 31 వరకూ జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యు డివిజన్ కార్యదర్శి టి దుర్గ, పివైఎల్ జిల్లా కార్యదర్శి కొర్సా రామకృష్ణలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు అందాల పోటీలను రద్దుచేయాలని కోరుతూ తహశీల్దార్ పుల్లారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు, ప్రభుత్వం నిర్వహించరాదని మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేయాలని అన్నారు. అందాల పోటీల పేరుతో ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పొరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు. బ్రాండ్ ఇమేజ్ పోటీలు నిర్వహిస్తే రాదని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఆకలి, ఆత్మహత్యలు లేని ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణగా మారిస్తే ప్రపంచ మోడల్గా మారుతుందని అన్నారు. ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చే ఈ అందాల పోటీలను రద్దుచేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి పద్మ, పద్దం లక్ష్మణరావు, ఒరుగంటి శ్రీను, కురసం ముకేష్, ఈసం శివ, వెలకం వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యంతరాలను పరిగణ లోనికి తీసుకుంటాం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కార్తీక్

**చంద్రగొండ ప్రభాతవార్త :**



సీతారాం ప్రాజెక్ట్ మెయిన్ కాలవ నుంచి పంట కాలవల నిర్మాణం కోసం భూ సేకరణ జరుగుతుందని... ఈ భూ సేకరణలో రైతులు తమ అభ్యంతరాలు తీసుకుంటామని సీతారామ ప్రాజెక్ట్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కార్తిక్ అన్నారు చంద్రుగొండ మండలంలోని చంద్రుగొండ మద్దుకూరు తిప్పనపల్లి లో బుధవారం. జరిగిన గ్రామ సభలలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పంట కాలువలు నిర్మాణం కోసం 54707 ఎకరాల భూమి సేకరించవలసి ఉందన్నారు ప్రభుత్వం మార్కెట్ ప్రకారం ధర కంటే నాలుగు రెట్లు అధికంగా చెల్లించడం జరుగుతుందన్నారు రైతులకు నష్టం జరగకుండా భూ సేకరణ చేస్తా మన్నారు రైతులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి అన్నారు ఈ కార్యక్రమంలోని ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వరావు పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాజీ జడ్పిటిసి సభ్యులు వెంకటరెడ్డి రైతులు పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషన్లో డబ్బు మాయమైనట్టేనా....?

- నెలలు గడుస్తున్న పోలింగ్ స్టేషన్‌కి పంపని దుస్థితి....
- కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారంటూ ఆరోపణ...
- ఆందోళనలో సంబంధిత అధికారులు పట్టించుకోని అధికార యంత్రాంగం



**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 16 :**



గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆయా పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సిబ్బంది కి నిర్వహణ,బోజనాలు ఖర్చులను ఆనాడు ఖర్చుపెట్టినటువంటి ఐకేపీ, బి ఎల్ వో అధికారులు డబ్బులు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి మండలలో దాపురించింది ....చింతకాని మండలంలో 49 , బోనకల్లు మండలంలో 40 పోలింగ్ స్టేషను లు ఉన్నాయి... పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొన్నటువంటి సిబ్బందికి భోజనలు ఇతరత్ర ఖర్చులు నిమిత్తం ఆయ పోలింగ్ స్టేషన్లలో ఐకెపిసి అధికారులతో పాటు బిఎల్ఓ లు ముందస్తుగా ఖర్చులు నిర్వహణ పెట్టుకున్నారు ఎన్నికల గడిచి సంవత్సరం కావస్తున్న అట్టి డబ్బులను ఇంతవరకు పంచకపోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధి మంజూరు చేసింది... ఈ మధ్యలో ఆయా పోలింగ్ స్టేషన్ లకు అడ్వాన్స్ రూపంలో చింతకాని మండలంలో ఉన్న 49 పోలింగ్ స్టేషన్లో కు గానూ మొత్తం 1,71,500 ఖర్చు పెట్టాగా దీనిలో అడ్వాన్స్ గా 73,850 రూపాయలు మధ్య కాలం లో ఇచ్చారు మిగిలిన 97,650 రూపాయలు పెండింగ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అట్టి డబ్బును కూడా మంజూరు చేసింది... అదే విధంగా బోనకల్లు 40 పిఎస్ లకు సంబంధించి 1,40,000 ఖర్చు మొత్తం కాగా అందులో అడ్వాన్స్ గా 61 ,250 రూపాయలు ఇచ్చారని మిగిలిన 7 8,750 రూపాయలు ఇంకా రావాలని ఈ డబ్బును రాష్ట్ర ప్రభుత్వం ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు మంజూరు చేసి నెలలు గడుస్తుంది కానీ ఆయా మండల పరిషత్ లకు మంజూరు చేసిన డబ్బుల్ని ఆయా పోలింగ్ స్టేషన్ లకు పంచడానికి అధికారులకు చేతులు రావడంలేదని వారు మండిపడుతున్నారు నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం అట్టి డబ్బులను పి ఎస్ లకు పంపకుండా జాప్యం చేస్తున్నారని అడుగుతుంటే కుంటి సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం పెట్టిన ఖర్చులు అమోంట్ ఇవ్వకుండా జాప్యం చేయటం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆయా మండలాల పరిషత్తులో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లో ఖర్చుల డబ్బులను మొత్తం ఆయా పోలింగ్ స్టేషనులకు పంచలని వారు కోరుతున్నారు డబ్బులు వచ్చాయో... రాలేదో తెలియదు... ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావుపోలింగ్ స్టేషన్ లలో విధులు నిర్వహించిన ఎన్నికల సిబ్బందికి అయినటువంటి ఖర్చు సంబంధించిన డబ్బులను మండల పరిషత్ కొచ్చి నెలలు గడుస్తున్నా గాని ఆయా పోలింగ్ స్టేషన్లలో పంచలేదని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావుని వార్త వివరణ కోరగా ఆ డబ్బులు ఎప్పుడో వచ్చాయో లేదో తెలియదని వస్తే ఎప్పుడో పంచే వాళ్లే కదా దానిపై పూర్తిస్థాయి తెలుసుకుంటానని వారు తెలిపారు.

# గోవింద్రాలలో మన పాప.. మన ఇంటికి దీపం

**కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం గోవింద్రా ల పంచాయతీ పరిధిలోని జయరాం తండాలో మన పాపమన ఇంటికి మణిదీపం పథకంలో భాగంగా బుధవారం ఆడపిల్ల పుట్టిన ఇళ్లకు మండ ల స్పెషల్ ఆఫీసర్ యం.వి.మ ధుసూదన్ వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజా మిల్ ఖాన్ ఆదేశాల మేరకు స్వీట్ బాక్స్ ఇచ్చి, ఆడపిల్ల పుట్టడం అదృష్టం అనే భావన కల్పించారు.ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీ ఎం పి వో ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. లలితమ్మ, పంచాయతీ కార్యదర్శి,ఆడపిల్లల తల్లిదండ్రులు,మహిళలు, గ్రామస్తులు,అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం పోషణ పక్షం పై ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# తడిసిన ధాన్యంపై ఉప్పునీళ్లు స్ప్రే చేయండి..

- రైతులకు సూచించిన ఏవో వాణి

**కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :**



అకాల వర్షానికి తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండాలంటే ధాన్యంపై లీటర్ నీటికి 50గ్రాముల ఉప్పు కలిపి స్ప్రే చేయాలని మండల వ్యవసాయాధికారిణి వాణి రైతులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని మల్లేపల్లి, జజ్జులరావుపేట, నాయకన్ గూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో అక్కడక్కడ ధాన్యం తడవడం గమనించడం జరిగిందనీ, అటువంటిచోట రైతులు వెంటనే పలుచగా ఆరబోసుకొని, తడిచిన ధాన్యం మీద లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని తడిచిన ధాన్యం పైన పలుచగా చల్లినట్లయితే ధాన్యాన్ని మొలకెత్తకుండా నివారించవచ్చు అని సూచించారు. రైతులు అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.




# చిరునోముల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బడిబాట

- విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చిరునోముల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మంగళవారం బడిబాట నిర్వహించారు. గ్రామం నుంచి ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబాధన చేస్తున్నామని, ప్రైమరీ తరగతుల కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ప్రైవేటు ఖిపాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలో ముద్దుఖి అనే నినాదంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే విద్యా సవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలో చేర్పిస్తామని ఉపాధ్యాయులకు అడ్మిషన్ ఫారాలు మీద సంతకాలు చేస్తున్నారు. బడిబాట కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. ఈ సందర్భంగా హెచ్ఎం చింతల రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సి న బాధ్యత కూడా విద్యార్థుల తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి ఫలితాలు, నాణ్యమైన విద్యాబోధన సాగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపించే విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కొనకంచి రామ్మోహన్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ నెట్ ప్రారంభం

**ఇల్లందు, అర్బన్ ఏప్రిల్ 16, ప్రభుతవార్త:**

పట్టణంలోని జెకె కాలనీలోని లక్ష్మణ్ కేబుల్ అండ్ బ్రాడ్ బ్యాండ్ సర్వీస్ లో బుధవారం బిఎస్ఎన్ఎల్ నెట్ సర్వీస్ ను బిఎస్ఎన్ఎల్ డిజియం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన నెట్ సేవలు అందించేందుకు బిఎస్ఎన్ఎల్ ప్రైవేటు వారికి నెట్ సిగ్నల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో వినియోగదారులకు నాణ్యమైన నెట్, చానల్స్ రావడం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు జెటిఓ మనీష్, డిఈ సుభాష్, జెడిఈ సక్రు నాయక్, ఏజియం సుదీర్, ఎస్డిఈ రమేష్, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది, లక్ష్మణ్ కేబుల్ అండ్ బ్రాడ్ బ్యాండ్ సర్వీస్ నిర్వాహకులు రాములు, మహేందర్, కేబుల్ ఆపరేటర్లు జె. కుటుంబరావు, బాల, నాగేశ్వరరావు, కిరణ్, రాజేష్, గోపి, వేణు, శ్రీను, ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, గందె సదానందం, వడియాల చిట్టిబాబు, ఊరకొండ ధనుంజయ్, బిఆర్ఎస్ నాయకుడు వల్లాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

- ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ
- ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం
- 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం
- ఒడిశా లో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కొత్తగూడెం, జనవరి 16 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. నేడు



ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝికి, స్థానిక ఎమ్మెల్యే అగస్తీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

**–అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...**

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన



సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు.

తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్‌ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 16 – ప్రభాతవార్త:**



జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్అండ్‌బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకుగాను ప్రమాద దృశ్యాల వీడియోలు మరియు ఫోటోలు ద్వారా ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు పడే వేదనను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. రహదారులు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేసిన పోల్స్ మాదిరిగానే జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి,డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు
- నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, జనవరి 16 – ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. క్రికెట్ బెట్టింగులు,ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ



చేపట్టి నేర స్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా బుధవారం పట్టణంలోని ఏఎంసీ కాలనీ నందు అగ్ని ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ లీకేజీ, ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంబవించినప్పుడు సమయస్ఫూర్తితో చాకచక్యంగా ఎలా అదుపు చేయాలో మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ వర్గాలను కలవర పెట్టిన అకాల వర్షం

## జాగ్రత్తతో తప్పిన భారీ నష్టం

## తెల్లవారుజామున మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు

## కొన్ని తడిసాయి



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన అకాల వర్షం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వర్గాలను కలవర పెట్టింది. మిర్చి బస్తాలన్నీ 90 శాతం షెడ్ల కిందనే ఉండడంతో భారీ నష్టం తప్పింది. ఇదిలా ఉంటే తెల్లవారుజామున మార్కెట్కు వచ్చిన మిర్చి బస్తాలు దాదాపు రెండు మూడు వందల బస్తాలు పాక్షికంగా వర్షానికి తడిసినట్లు రైతులు తెలిపారు. ఆ రైతులకు సైతం మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్లగర్ల హనుమంతరావు ఆదేశాల మేరకు మార్కెట్ కార్యదర్శి సూచనలతో కార్బన్ పట్టాలను అందజేశారు. అయినప్పటికీ కొన్ని మిర్చి బస్తాలు వర్షానికి తడిచాయి. వర్షం ప్రారంభం కాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ అధికారులకు ఫోన్ చేసి మిర్చి బస్తాలు ఎక్కడైనా తడుస్తున్నాయా ,అనే విషయంపై పరిశీలన చేయాలని సూచించడంతో మార్కెట్ మూడవ గ్రేడ్ కార్యదర్శి రామాంజనేయులు ఆ సమయంలో మార్కెట్లో తిరుగుతూ మిర్చి లాట్లను పరిశీలించినట్లు హనుమంతరావు తెలిపారు. కాగా కామేపల్లి మండలం గోవిందరాల, తిరుమలాయపాలెం మండలం నుంచి మిర్చి తీసుకుని మార్కెట్కు వచ్చిన కొంత మంది రైతులు తమ మిర్చి బస్తాలు వర్షానికి తడిచాయని, మార్కెట్ అధికారులు టార్ బాల్ ఇన్ పట్టాలు ఇచ్చినప్పటికీ అకస్మాత్తుగా వర్షం రావడంతో బస్తాలను పూర్తిగా తడిసిపోకుండా చూడలేకపోయామని పేర్కొన్నారు..... తడిసిన మిర్చి కొనే నాథుడు లేడు.... ఇదిలా ఉంటే తడిసిన కొద్దిపాటి మిర్చి బస్తాలను కొనేందుకు కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని రైతులు తెలిపారు. కొనుగోలు చేయకముందే తమ మిర్చి బస్తాలు కొనుగోలు చేయాలని రైతులు కోరగా ఒక్కో బస్తాకు ఐదు కిలోలు తారం కింద తీసేస్తామని కొనుగోలుదారులు చెప్పినట్లు రైతులు పేర్కొంటున్నారు. జెండా పాట 13500 మిర్చి పలకగా సాధారణ కొనుగోళ్లు 10000 ,,8000 లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వారు తెలిపారు. ఇక తడిసిన మిర్చి నీ మళ్లీ ఆరబోసి ఎండిన తర్వాత వాటిని కొనుగోలు చేస్తామంటున్నారని, అలా చేస్తే తమకు తీవ్రస్థాయిలో నష్టం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. తడిసిన మిర్చిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తల్లాడ రమేష్ అప్రమత్తంగా ఉండి అధికారులను అప్రమత్తం చేయడంతో అకాల వర్షానికి భారీ నష్టం జరగకుండా తప్పిందని చెప్పవచ్చు.

# రాహుల్ , సోనియాలపై కేసులతో బ్లాక్ మెయిల్..!

## మోడీ తీరును గమనిస్తున్న దేశ ప్రజలు

## బీహార్ ఎన్నికల వేళ కుట్రలు

## నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన కేసులో ఇరికించి బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ నీరజ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలోని కేంద్ర ఆదాయపన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు , మాట్లాడుతూగతంలోనే ఈ కేసులో సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగింది అన్నారు . అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి , తప్పు జరగలేదని ఆనాడు కోర్టు , తీర్పు చెప్పింది అన్నారు . త్వరలో బీహార్ లో ఎన్నికలు జరగనుండడంతో ఆ ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి రాహుల్ గాంధీ కుటుంబాన్ని బదనాం చేయడం ద్వారా లబ్ధి పొందాలని కుట్ర పండుతోందని ఆరోపించారు. ఒకసారి ఇదే కేసులో కోర్టులో విచారణ జరిగి తప్పులేవి జరగలేదని చెప్పిన తరువాత మళ్లీ రాహుల్ సోనియా పేర్లను ఆ కేసులో చేర్చి విచారించే ప్రయత్నం అత్యంత కుట్రపూరితమని నాయకులు ఆరోపించారు. ఇటువంటి జిమ్మిక్కుల ద్వారా బిజెపి బీహార్లో గెలవడం అసాధ్యమని బీహార్ ప్రజలు బిజెపి చేస్తున్న కుట్రలను గమనిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నగర కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, పైడిపల్లి కవితసత్య నారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కొప్పెర సరిత ఉపేందర్, మండడపు లక్ష్మీ శ్రీ మనోహర్, గజ్జల లక్ష్మీ శ్రీ వెంకన్న, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, ముస్తఫా రఫీదా బేగం, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, షేక్ రషీద్, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్ తదితరులుపాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



# 49 డివిజన్‌లో పర్యటించిన కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 16 ప్రభాత వార్త

శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య 49 వ డివిజన్ లో పర్యటించి అక్కడ ఇంజనీరింగ్ అధికారులు, సానిటరీ సూపర్వైజర్ తో కలిసి డివిజన్లో ఎక్కడెక్కడ నీరు ఆగుతుంది అనేది పరిశీలించారు రామాలయం కి వెళ్లే దారిలో కలవట్ చిన్నగా ఉండి మీరు స్ట్రక్ అయి వర్షం వచ్చినప్పుడు నీళ్లు రోడ్డు మీదకి వస్తున్నాయని దృష్టికి తీసుకురాగా ఆ రోడ్డు హైట్ పెంచేలా మరియు అక్కడ కలవర్ట్ నిర్మాణం చేపట్టేలా ఎస్టిమేషన్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అంతే ఆ డివిజన్లో శానిటేషన్ ఎలా చేస్తున్నారు కాలువలు తీస్తున్నారా లేదా అనేది పరిశీలించి ట్రాక్టర్లు మరియు ఆటో ప్రతిరోజు వస్తున్నాయా లేదా అనేది అక్కడ వారిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్ఓబి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో జిమ్ తోపాటు పార్కు ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వర్లు కమిషనర్ కు దృష్టికి తీసారాగా ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఏపీజీబీ బ్యాంకు పక్కన కల్వర్టు వర్షం వచ్చినప్పుడు నీళ్లు వెళ్లడం లేదని కార్పొరేటర్ కమిషనర్ కు చెప్పగా ఎస్టిమేషన్ వేసి కల్వర్టు పెంచాలని అధికారులను కోరారు. 19వ డివిజన్లో పర్యటించి అక్కడ రోడ్డు మీదికి నీళ్లు వస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి ఆ ప్రదేశం కి ఎక్కడెక్కడ నుంచి నీరు వస్తుంది అనేది చూసి కాలువ నిర్మాణం లేదా కల్వర్టు నిర్మాణం చేపట్టాలా అనేది ప్లాను సిద్ధం చేసి చూపించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు

# ప్రియదర్శినిలో ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ పై వర్క్ షాప్




ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 16, ప్రభాత వార్త:

ప్రియదర్శిని మహిళల కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఇంటలిజెన్స్ ఆటోమేషన్ పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నవీన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులను ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ పై అవగాహన ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. సంస్థ ప్రతినిధి సతీష్ మాట్లాడుతూ ఇంటెలిజెంట్ ఆటోమేషన్ అనేది కృత్రిమ మేధస్సు ఇతర అభిజ్ఞా సాంకేతికతలను కలిపి పనులు ప్రక్రియలను ఆటోమేట్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



## సివిల్ కాంట్రాక్టర్ల బిల్లులు సకాలంలో చెల్లించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సివిల్ కాంట్రాక్టర్లకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రన్ అన్నారు. బుధవారం సివిల్ కాంట్రాక్టర్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రన్ మాట్లాడుతూ.. సివిల్ కాంట్రాక్టర్లకు బిల్లుల విషయంలో తీవ్ర జాప్యాన్ని నివారించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెలా 7వ తేదీలోపు పేమెంట్ చేయకుంటే అధికారులు కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఇబ్బందులు పెడుతున్నారని, కాంట్రాక్టుల బిల్లుల విషయంపై సింగరేణి యాజమాన్యం తగు చర్యలు తీసుకొని సకాలంలో అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు కొమురయ్య, మృగన్ సుబ్బారెడ్డి, సాయిబాబా, కృష్ణ, దొమ్మటి రవి వెంకట్రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికైన రామకృష్ణకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఓసీ-2 బేస్‌వర్క్‌షాప్‌లో సినియర్ మెకానికల్ ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపికైన గాలం రామకృష్ణను ఏరియా టీబీజీకేఎస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, రామాచారి, పీక నాగరాజు, మల్లేష్, ఏరియా కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ధర్నా

**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లందు మండలం పార్టీ శాఖల ఆధ్వర్యంలో సిఎస్పీ బస్తీ, సుభాష్ నగర్, ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వాసులతో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి నివాసులు మౌలిక వసతులకి నోచుకోక ప్రభుత్వం ప్రకటించిన పథకాలు రేషన్ కార్డులు, పెన్షన్లు కొత్త పెన్షన్లు రావట్లేదని, ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలో వచ్చినటువంటి పేర్లు కొంతమంది ఉన్నాయని, కొంతమంది అధికార పార్టీ వారికే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవులపల్లి యాకయ్య నగర్ లో పలు దఫాలుగా సమస్య లు విన్నవించుకున్న పట్టించుకోక నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. త్రాగు నీరు సరఫరా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, వజ్జ సురేష్, దర్గయ్య, సంతోష, వెంకన్న, సుజాత, హుస్సేన్,వీరభద్రం,నీలారాణి, భవాని, జ్యోతి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి

**- ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16 :**

ఉద్యోగుల సంక్షేమ విభాగానికి సంబంధించిన విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలోని సమావేశ మంధిరంలో పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పీవోఏలు, ఆయా డిపార్ట్‌మెంట్ల మినిస్ట్రీయల్‌స్టాఫ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాలలో గైర్హాజరైన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటస్‌లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏరియాలో 31 డిసెంబర్ 2024వరకు కారుణ్యనియామకాలు/ మాజీ ఉద్యోగుల కుటుంబసభ్యులకు సంబంధించిన క్లైమ్స్ పూర్తిచేయాలని సూచించారు. ఉద్యోగుల పదవీవిరమణ బెనిఫిట్స్, సీఎంపీఎఫ్, పెన్షన్, గ్రాట్యూటీ, హెచ్‌బీఎల్‌ఆర్‌ఎస్/సీపీఆర్‌ఎంఎస్ క్లైమ్స్, కోర్టు కేసుల పురోగతి వివరాలు, సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల కార్పోరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ వివరాలు, క్వార్టర్స్ నియామకం, క్యాడర్‌స్కీం ప్రమోషన్లు, వీఐపీ, వీవీఐపీల ద్వారా వచ్చిన ధరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి నెలా 5వ తేదీలోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసేవిధంగా కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్ అధికారులు, సంక్షేమ అధికారులు, మినిస్ట్రీయల్ సిబ్బంది మరింత నిబద్ధతతో పనిచేస్తూ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఓంకార్‌బాపు, డి.నరేష్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) సాయి శ్వేత, అరుణ్‌తేజ, వంశీకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.లక్ష్మణ్, మధు, నరసింహారావు, ఎన్‌వీ రావు, ఓసీ-4 పీఏ ఎండీ షాబుద్ధీన్, ఎండీ.సుబాని, అన్నివిభాగాల మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 16 :**

బార్ అసోసియేషన్ నూతనకమిటీ మణుగూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు బార్‌అసోసియేషన్ నూతన అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బార్, బెంచ్ స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్, అడ్వకేట్లు రమణారెడ్డి, చిర్రా రవికుమార్, దాసరి కవిత, చిర్రా సరస్వతి, వీరమధుసూదన్, రామ్మోహన్‌రావు, బొమ్మరామకోటయ్య, రుద్ర వెంకట్, శైలజ, రత్నకుమార్, వాసవీ తదితరులు పాల్గొన్నారు.




## పోషణపక్షం కార్యక్రమం



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

మండలంలోని మిట్టగూడెం పంచాయితీ కల్యాణపురం అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీడీపీఓ రేవతి హాజరైనారు. ఈ సందర్బంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణీ స్రీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషక ఆహార లోపం లేకుండా వారు తీసుకునే ఆహారం పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే మన చుట్టు ఉండే పరిసరాలను కూడ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం అన్నప్రాసన్న వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపరవైజర్ సావిత్రి, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్‌లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.

## నాణ్యతలేని రోడ్ల బిల్లులు ఆపండి

**- వినతి పత్రం అందజేసిన ఆదివాసి నాయకులు**




**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 16:**

నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన సిసి రోడ్ల బిల్లులు నిలుపుదల చేయాలని ఎంపీడీవో సునీల్ కుమార్ కు జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం,ఆదివాసి సేన నాయకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో సిసి రోడ్లు పోయగా పోసిన నెల రోజులకే పగిలిపోయయని రోడ్లు నిర్మాణం చేసి నాలుగు నెలలు గడుస్తున్నా రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ పోయలేదు అని, నాసిరకంగా పోసినటువంటి సిసి రోడ్లకు బిల్లులు నిలుపుదల చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇట్టి విషయమై సంబంధిత ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నాణ్యతలేని సిసి రోడ్లు పోసి ప్రజాదానం దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం, ఆదివాసి సేన డిమాండ్ చేస్తుంది అన్నారు. కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, ఆదివాసి సే నమండల అధ్యక్షులు సోలం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బహిరంగ సభను విజయవంతం చేయాలి : గుంపిడి వెంకటేశ్వర్లు

**గుండాల ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**



ఎస్టి వర్గీకరణ కోసం కమిషన్ నియమించేంత వరకు పోరాటాలు ఆగవని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చలో ఇల్లందు కార్యక్రమానికి అందరూ కదిలి రావాలని బుధవారం తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపుడి వెంకటేశ్వర్లు అన్నారు. ముందుగా మండల కేంద్రంలో ప్రధాన రహదారుల గుండా చలో ఇల్లందు కార్యక్రమం విజయవంతం చేయాలంటూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గుంపిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 17న ఇల్లందులోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో తలపెట్టిన బహిరంగ సభకు ఆదివాసీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనేక సంవత్సరాలుగా అడవిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు భారత రాజ్యాంగంలో 5వ, 6వ షెడ్యూల్ ప్రత్యేకమైన చట్టాలను, అధికరణలను తీసుకురావడం జరిగిందని 1976లో లంబాడ తెగ కులాన్ని ఎస్టీ తెగల్లో కలపడంతో ఇంతకు ముందు 4 శాతం రిజర్వేషన్లను 1981 జనాభా లెక్కల ప్రకారం 6 శాతంగా పెంచారు అన్నారు. అయితే వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడంతో ఇప్పుడున్న రిజర్వేషన్లు 70 శాతానికి పైగా లంబాడ తెగకు చెందిన వారికే అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 ఆగస్టు 6న ఆదివాసి హక్కుల పోరాట సమితి సంఘాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుడుం దెబ్బ ఆవిర్భావం షెడ్యూల్ తెగల వర్గీకరణ కోసమే ఏర్పాటు చేయడం జరిగిందని 1996 నుండి 2025 వరకు 29 సంవత్సరాలుగా ఎస్టీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017లో కొంతమంది స్వార్ధపరులైన ఆదివాసి నాయకులు లంబాడాలను తొలగించాలని డిమాండ్ ను తీసుకురాకపోవడంతో ఆదివాసీలలో గందరగోళం ఏర్పడిందని గుర్తించడం జరిగిందన్నారు. ఆదివాసీల హక్కులు చట్టాలు సాధించుకునేందుకు తలపెట్టిన చలో ఇల్లెందు కార్యక్రమం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పూనం శ్రీను, వజ్జ ఎర్రయ్య, గోవింద నరసింహారావు, ఈసం లక్ష్మయ్య, మహేందర్, చింత వెంకటేశ్వర్లు, ఈసం సాంబయ్య, మోకాళ్ళ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బిఆర్ఎస్‌కు గొప్పలు చెప్పుకోవడం అలవాటు..

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



టిఆర్ఎస్ పార్టీకి గొప్పలు చెప్పుకోవడం అలవాటు అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడుగు సాంబమూర్తిలు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తామే రోడ్లు వేసామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేయలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేసిన రోడ్లలో నాణ్యత లేదని, దానికి అంబజార్ లో వేసిన సీసీ రోడ్డు ఒక ఉదాహరణ అన్నారు. రోడ్డు నిర్మాణం చేసిన కొన్ని రోజులకే గుంతల మయంగా మారడమే నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్యే గా ఉన్న హరిప్రియకు అసలు ఎమ్మెల్యే బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్న విషయం మర్చిపోవద్దు అని గుర్తు చేశారు. 2018లో అప్పటి కాంగ్రెస్ లో హరిప్రియకు టికెట్ ఇచ్చిన రేవంత్ రెడ్డి దేవుడయ్యాడని, ప్రస్తుతం వేరేలా కనిపిస్తున్నాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీపై నోటికొచ్చినట్టు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో రూ. కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సరైన ప్రాధాన్యత ఇస్తూ, నిస్వార్థంగా పాలన కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి దాచుకున్న, దోచుకున్న డబ్బులు చాలా ఉన్నాయని, మీ పార్టీ సభలు సమావేశాలు నిర్వహించుకోవడం మాకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాములో అధికార పార్టీలోకి వెళ్లిన ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్ రూములు ఇచ్చారని, ఎంతమందికి దళిత బంధువు ఇచ్చారో చెప్పాలని సవాల్ చేశారు. 2023 ఎన్నికల ముందు రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ లలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 5 గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా ఉన్న హరిప్రియ అభివృద్ధి పనుల్లో కమిషన్ల కోసం కక్కుర్తి పడలేదా అని ప్రశ్నించారు. ఇల్లందు మున్సిపాలిటీకి అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే గా ఉన్న కోరం కనకయ్య రూ. 100 కోట్లకు పైగా నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేగా కోరం కనకయ్య 21 ఇంక్లైన్ గని మూసి వేయకుండా ప్రభుత్వంతో మాట్లాడారని, ప్రస్తుతం జెకె 5 ఓసి మూసివేసేందుకు యాజమాన్యం సిద్ధం కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగరేణి సి అండ్ యండిని కలిసి ఒక్క కార్మికుడిని ఇక్కడి నుంచి బదిలీ కాకుండా నిలిపివేయడం జరిగిందన్నారు. గత మీ హయాంలో ఎన్నో కేసులు, ఇబ్బందులు పెట్టారని, తాము అలాంటి చర్యలకు పాల్పడడం లేదని పేర్కొన్నారు. అదేవిదంగా రేషన్ కార్డు ఉన్న వారికి బియ్యం కోసం వేలుముద్రలు పడని వారు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కోరం కనకయ్య పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వేలు ముద్రలు పడని లబ్ధిదారులను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. ఇప్పటికైనా విమర్శలు మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, నాయకులు భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, సైదామియా, వత్స వెంకన్న, గుండంపల్లి సతీష్, చిన్న శ్రీను, కస్నా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 76ను పునరుద్ధరించాలని తహసిల్దార్‌కి వినతి పత్రం - మాస్ లైన్

**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**



జీవో నెంబర్ 76 ఇండ్ల క్రమబద్ధీకరణ జీవోను పునరుద్ధరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. టి యు సి ఐ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొనిమాట్లాడుతూ. సింగరేణి ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు గానీ రిజిస్ట్రేషన్, లేని పరిస్థితి నుండి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు ఆన్లైన్ చేసుకొని కొంతమంది పట్టాలు పొందినట్లు తెలిపారు. ఇంకా మిగిలిపోయిన వారు చాలామంది డిడీలు చెల్లించారని అన్నారు. వారికి కనబబద్దీకరణ పట్టాలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని 76 జీవో కి దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెవెన్యూ ఇళ్ల పట్టాలు, ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా జిల్లా మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, జీవో 76ను పునరుద్ధరించే విధంగ చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు, ఎస్ డి రంజాన్, వేముల గురునాథం కొత్తపల్లి రఘు టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్కావెంజర్లకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామ పంచాయతీలో పాఠశాల స్కావెంజర్లకు,స్వీపర్,బోర్ మెకానిక్,గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ) చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి. రాసుద్దిన్ మాట్లాడుతూ బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న 7గురు స్కావెంజర్లకు 2023 అక్టోబర్ నుంచి 2024 జులై వరకు10నెలల వేతనాలు, గ్రీన్ అంబాసిడర్లు ఇద్దరికీ 2024 ఫిబ్రవరి నుంచి 2024జూలై వరకు 6నెలల వేతనాలు,బోర్ మెకానిక్ కు 2023డిసెంబర్ నుంచి 2024జూలై వరకు 8 నెలల వేతనాలు నేటికీ చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,కార్మికులు పాల్గొన్నారు.

## అంతిమయాత్ర రథం వితరణ

**గుండాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



గుండాల గ్రామపంచాయతీకి మానాల భద్రయ్య, శాంతమ్మల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అంతిమయాత్ర రథం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గుండాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాహసిల్దార్ ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ...ఎవరైనా గోరంత సాయం చేస్తే కొండంతగా ప్రచారం చేసుకునే ఈ రోజుల్లో సేవే మార్గం సేవే లక్ష్యం అనే నినాదంతో మానాల భద్రయ్య శాంతమ్మల కుమారులు ముందుకొచ్చి గ్రామాభివృద్ధికి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవలు వెలకట్టలేని అని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మానాల భద్రయ్య కుటుంబం మారుమూల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఈ ప్రాంత ప్రజలకు ఇతోరికంగా సేవ చేస్తుందని అన్నారు. గతంలో కూడా గ్రామపంచాయతీకి మార్చురీ ఫ్రిడ్జ్ బాక్స్ బహూకరించడం ద్వారా మారుమూల ప్రాంతంలోని ఈ ప్రాంత ప్రజలు 224 మంది ఈ ప్రిజర్ బాక్స్ ను ఉచితంగా ఉపయోగించుకున్నారని అన్నారు. ఎవరైనా చనిపోతే దూర ప్రాంతాల నుండి ఫ్రీజర్ బాక్స్ లేకుండా స్థానికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఆరు లక్షల విలువచేసే అంతిమయాత్ర రథం బహుకరించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. మానాల బ్రదర్స్ గతంలో కూడా వాసవి క్లబ్ మండల ఆర్యవైశ్య సంఘం ద్వారా కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఇబ్బందులకు గురైన గత ఏడాది సాయనపల్లి, ముత్తాపురం గ్రామ ప్రజలకు అండగా ఉండి ఎరువులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని వారి సేవలు మరువలేమన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులను చూసి ఫ్రీజర్ బాక్స్, అంతిమయాత్ర రథం ఉచితంగా బహుకరించడం గొప్ప విషయమని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్యాంసుందర్ రెడ్డి. స్థానిక ఎస్సై రాజమోళి. వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు. మానాల బ్రదర్స్ మానాల నారాయణమూర్తి. మానాల వెంకటేశ్వర్లు. మానాల వీరన్న. మానాలప్రభాకర్. మానాల సతీష్. మానాల శ్రావణ్. మానాల ప్రణీత్. ఆర్యవైశ్య ప్రముఖులు. పల్లబోతు సాయిబాబా. గౌరిశెట్టి శ్రీనివాస్ అనుములు వెంకటేశ్వర్లు. పొద్దుటూరి నాగేశ్వరరావు. కండె రమేష్. అను బాబు. బసవయ్య. మాజీ జెడ్పిటిసి. రామక్క. మాజీ ఎంపీపీ ముక్తి సత్యం. మాజీ సర్పంచ్ కోరం సీతారాములు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు. గ్రామ పుర ప్రముఖులు. గుండాల వాసవి మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జీతాల మంజూరుకు చర్యలు తీసుకోండి



*తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని, జీతాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు బుధవారం ఎంపిడిఓ సురేష్‌బాబుకు వినతిపత్రం సమరిపంచారు. మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలు గడవక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై విధులు నిర్వహిస్తూనే వివిధ రూపాలలో సమస్యల సాధన కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగభద్రత, హెల్త్ కార్డులు ఇవ్వాలి

*జూలూరుపాడు, జనవరి 16 - ప్రభాతవార్త:*



ఐఎన్‌టీయూసీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకునిరసన కార్యక్రమాలలో భాగంగా బుధవారం జూలూరుపాడు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్‌లకు 03 నెలల పెండింగ్ వేతనాలు, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రకారంగా ఎఫ్‌టీఈ, పే స్కేల్, ఉద్యోగ భద్రత,, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, రవి, భద్రం, బి.హరికిషన్, బాల్యా, నాగమణి, బి. నాగేష్, జగదీష్, నరేష్, లక్ష్మి, షరిప్ పాల్గొన్నారు.

## ముత్తినేని మరణం పట్ల కొత్వాల సంతాపం

*పాల్వంచ టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:*



ప్రముఖ ఛానల్ ఎన్‌హెచ్ 9 అధినేత, పాల్వంచ నివాసి ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. బుధవారం దమ్మపేట సెంటర్ లోని ముత్తినేని స్వగృహంలో నాగేశ్వరరావు భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనగాల నారాయణరావు, బద్దికిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కందుకూరు రాము, దొప్పలపూడి సురేష్, డిష్ నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, చల్లగుండ్ల వీరభద్రం, కొత్తపల్లి సోమయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, కొప్పుల రవీందర్, ఉండేటి శాంతి వర్ధన్ కాపర్తి చారి, మస్నా శీను తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచాలి

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతీ పాఠశాలలో అడ్మిషన్‌లు పెంచేందుకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషిచేయాలని ఎంఇఓ ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక హైస్కూల్‌లో హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రైవేట్ దీటుగా బోధన నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులను సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు తగిన ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పి హరిత, ఆర్ పద్మావతి, కొండలరావు, ఉపాధ్యాయులు సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా ప్రవర్తిస్తే సహించేది లేదు

**-శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానం**

**ఉద్యోగుల సంక్షేమ సంఘం**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా దుష్ప్రచారం చేస్తే చూస్తూ సహించేది లేదని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం భద్రాచలం పేరిట బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు చిట్టి హనుమాత్‌శాస్త్రి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కత్తి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు -2025ను పురస్కరించుకుని దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బంది 3 నెలలుగా ఉత్సవ ఏర్పాట్లలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఉత్సవాలను దిగ్విజయం చేయడం జరిగిందని, శ్రీరామనవమి తలంబ్రాల విషయంలో కొద్ది రోజులుగా ప్రచార, సామాజిక మాధ్యమాల్లో కొందరు ఇష్టానుసారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బందిని బ్లాక్‌మెయిల్ చేసే విధంగా పోస్టులు చేయడాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ముత్యాల తలంబ్రాలను, ఇతర ప్రముఖులకు అందజేయుటకు గాను సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి అందరికి అందజేయడం జరిగిందని, శ్రీస్వామి వారి తలంబ్రాలు మొత్తం అందరికి అందాలనే సదుద్దేశ్యంతో ఇప్పటికి తలంబ్రాల బియ్యంను అందజేయడం జరుగుతుందని, ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లును దేవస్థాన ఆన్‌లైన్, కార్గో, పోస్టల్, ప్రచార శాఖ ద్వారా శ్రీరామనవమి నుంచి భక్తులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం నిర్ణీత కాలంలో ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లను దేవస్థానం శక్తి కొలది అందజేసినప్పటికి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బందిపై సామాజిక మాధ్యమాల్లో అవమానకరంగా పోస్టులు చేయుట అత్యంత హేయమైన చర్యగా భావిస్తున్నామని, ఈ విధంగా దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లు విధంగా ప్రవర్తించిన వారిపై దేవస్థాన యూనియన్ తరుపున చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేశారు. ఉప కార్యదర్శి కే.శ్రీమన్నారాయణ, ఉప కోశాధికారి ఎస్.శ్రీనివాసాచార్యులు, గౌరవ అధ్యక్షులు వీ.శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణమాచారుయలు, వీ.సీతారామానుజాచార్యులు, వీ.రవీంద్రనాథ్, గౌరవ సలహాదారులు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## ఘనంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఐసిడిఎస్ పరిధిలోని కోతమిషన్‌బజార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాల కార్యక్రమాలు పండుగ వాతావరణంలో జరిగాయి. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు జరిపారు. అదే విధంగా గర్భిణీలకు సీమంతపు వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు నాగమణి, రాధ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్, శ్రీకాంత్, తల్లులు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మండలంలోని పాలగుంపు బాధితులను మెచ్చా పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, బియ్యం అందజేశారు. సున్నంబట్టిలో సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాకలగూడెంలో ఇటీవల వర్షాలకు మునగపంట నష్టపోయిన రైతును పరామర్శించారు. ఈ పర్యటనలో ఆయన వెంట బిఆర్‌ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పేటలో వరంగల్ సభ ప్రచారం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



ఈనెల 27వ తేదీన వరంగల్‌లో బిఆర్‌ఎస్ బహిరంగ సభ ప్రచారాన్ని అశ్వారావుపేటలో బుధవారం నిర్వహించారు. జై కెసిఆర్ నినాదంతో వరంగల్ సభ విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న ప్రచార బోర్డులను మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు తిలకించి ఆయన స్వయంగా వ్రాశారు. బహిరంగ సభ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు రక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

**- రైతుల ముఖాల్లో ఆనందం చూద్దాం**

**- రైతుల పంటలకు కనీస మద్దతు ధర అందిద్దాం**

**- సిద్ధాంతకర్త బాకీ బైరెడ్డి, చైర్మన్ రాచకొండ మల్లేష్**



**కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

రైతు రక్షణ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని రైతు రక్షణ సిద్ధాంత కర్త బాకీ బైరెడ్డి, హైదరాబాద్ జనని ఫౌండేషన్ చైర్మన్ రాచకొండ మల్లేష్, చార్డు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సామల బా బు పిలుపునిచ్చారు.కామేప ల్లి రైతు వేదికలో చార్డు స్వ చ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో బుధవారం రైతు రక్షణ కార్యక్రమంలో భాగస్వామ్యంపై నిర్వహించిన ప్రత్యేక అవగా హన కార్యక్రమంలో వారు ము ఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు.రైతుల పంటలకు కనీస మద్దతు ధర అందిద్దాం తద్వా రా రైతుల ముఖాల్లో ఆనందం చూద్దామన్నారు.ఎస్ హెచ్ జి సభ్యులు, రైతులు, రైతు కూలీ లు, రైతు రక్షణ కార్యక్రమంలో విరివిగా సభ్యులుగా నమోదు కావాలని కోరారు.రైతులకు భరోసా కల్పిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల ఉద్ధరణకు అంకిత మై ఉపాధి అవకాశాలు కల్పిం చడమే ధ్యేయంగా రైతు రక్షణ ఆసరా స్టోర్ కార్యక్రమాలకు శ్రీ కారం చుట్టడం జరిగిందన్నా రు.ఎస్ హెచ్ జి సభ్యులకు స్టార్ట్ ప్ కంపెనీలు రైతుల ఉత్పత్తి చేసిన నిత్యవసర వినియోగ ఉత్పాదకాలు, వ స్తువులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ అభివృద్ధి సాధించ డం, యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించ డం జరుగుతుందన్నారు. సభ్యులైన వారికి వ్యవసాయ ఉత్పత్తులకు, నిత్యవసర స రుకులు, సేవలందించడం జరుగుతుందన్నారు.పారదర్శ కతతో కూడిన క్రయవిక్రయాలు చెల్లింపులు ఆర్థిక కార్యక్రమా లు బాధ్యతాయుతంగా నిర్వ హించడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో పనిచే యుటకు గ్రామస్థాయిలో కమ్యూనిటీ మిత్ర, విలేజ్ ఆర్గనైజర్, ప్రోగ్రాం కో ఆర్డినేట ర్, ప్రోగ్రాం మేనేజర్ లకు అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.పని ఆధారంగా వారికి రెమ్యూన రేషన్ చెల్లించడం జరుగుతుం దన్నారు. సభ్యులుగా చేరుట కు 18 నుండి 54 సంవత్సరా లలోపు వయసు గల స్త్రీ, పు రుషులు అర్హులు అన్నారు. రూ.300 చెల్లించి సభ్యులుగా చేరవచ్చు అని కోరారు. సభ్య లకు సంవత్సర కాలానికి గాను రూ. 2 లక్షల విలువ కలిగిన ప్రమాద బీమా పాలసీ ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.శ్రీ కన్య,చార్డు సంస్థ ఉపాధ్యక్షులు గుడిచుట్ల రామనాథం, విలేజ్ కోఆర్డినేటర్ జర్పల రవీందర్, యం. ఉష, ఎం.రవి, రైతులు, కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యాధికారి రాక కోసం ఎదురుచూస్తున్న పాడి రైతులు...!

**- అటెండర్లే పశు వైద్యాధికారిగా అవతారం...!**

**- ప్రైవేటు వ్యక్తులని ఆశ్రయిస్తున్న పాడి రైతులు...!**

**వైరారూరల్,ఏప్రిల్16,ప్రభాతవార్త:**

వ్యవసాయం గిట్టుబాటు కాని రైతులు దాని అనుబంధరంగమైన పాడి పరిశ్రమను నమ్ముకొని పశు పోషకులు జీవిస్తున్నారు. వైరా మండల పరిధిలో సిరిపురం కెజి గ్రామంలో పాడి రైతులు గత సంవత్సరం నుంచి వైద్యాధికారి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ గ్రామంలో పాడి పశువులు, గొర్రెలు, ఇతర జంతవులను, గ్రామస్థులు ఎక్కువగా పెంచుతారు. డాక్టర్ల కొరత ఉండటంతో సీజనల్ వ్యాధుల్లో మందులు అందకపోవడంతో మృత్యువాత పడుతున్నాయి. పశువైద్యుడు లేక అటెండర్లే పశువైద్యాధికారిగా అవతారం ఎత్తుతున్నారు. కొన్ని సందర్భాల్లో డాక్టర్ లేడని కారణంతో తాళాలు కూడా తీయడం లేదు. పశువులకు వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏటా పశు సంవర్ధకశాఖ నిర్వహించాల్సిన ప్రచారం నామమాత్రంగా సాగుతుంది ఈ వ్యాధులకు ఇచ్చే మందులు, వ్యాక్సిన్లు వైద్యశాలలో ఎక్కువ శాతం అందుబాటులో ఉండటం లేదు. పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన లేకపోవడంతో వ్యాధి ముదిరి మృత్యువాత పడుతున్నాయి. వ్యాక్సిన్లు వైద్యశాలలో ఎక్కువ శాతం అందుబాటులో ఉండటం లేదు. పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన లేకపోవడంతో వ్యాధి ముదిరి మృత్యువాత పడుతున్నాయి. వ్యాక్సిన్లు ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో ప్రైవేటు మార్కెట్లో కొనుగోలు చేయడం భారంగా మారింది. అటెండర్లు ప్రైవేటు వ్యక్తులే దిక్కుకావడంతో పాడి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ గ్రామంలో పాడి వసూలు సుమారు రోజుకి సుమారు 800 లీటర్లు వాళ్లను పట్టణ ప్రజలకి అందిస్తారు. గొర్రెలు, మేకలు పెంపకాలు కూడా ఎక్కువ జరుగుతాయి. వ్యవసాయంతో పాటు పాల వ్యాపారం చేస్తున్నారు. పశువులు అనారోగ్యానికి గురైతే డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదు. ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించిన వారు కూడా సరైన సమయానికి రావడం లేదు. దీంతో పశువులు చనిపోతున్నాయి. ఏం చేయాలో తెలియక పశువులను ఒక్కొక్కటిగా అమ్ముకునే పరిస్థితికి వచ్చింది. ప్రభుత్వం స్పందించి వైద్యాధికారిని, సిబ్బంది ఏర్పాటు చేసి పశుసంపదను కాపాడాల్సిందిగా గ్రామస్థులు కోరుతున్నారు.




# రోడ్లపైకి చేరుతున్న నీరు..!

**- దుర్వాసనతో స్థానికుల నిరసన...!**

**- వేలకు వేలు ఇంటి పన్నులు చెల్లింపు పట్టించుకోని అధికారులు...!**

**వైరా,ఏప్రిల్16,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో మధిర వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు నిరసన నివాస ప్రాంతాల మధ్య నిలిచిన మురుగు నీటి సమస్యతో దుర్వాసన రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక రింగు రోడ్డు సెంటర్ నుంచి సోమవరం గ్రామం నేషనల్ హైవే రోడ్డు వరకు రూ.12కోట్లు నాలుగు లైన్లు రోడ్లు మంజూరు అయింది. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం గడుస్తున్న నేటికి పనులు పూర్తి కాలేదు. పట్టణం విస్తరించడం, గతంలో ఉన్న డ్రైనేజీని తొలగించడంతో, బస్టాండ్ వదనద నుంచి వచ్చే మురుగునీరు మొత్తం మధిర రోడ్డు వైపుకి రావడంతో 9వ వార్డు వరకు మురుగునీరు వచ్చి చేరుతున్నాయి. మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో దుర్వాసన ప్రబలుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వ్యాపినత చెందుతూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వేలకు వేల రూపాయలు ఇంటి పన్నులు వసూలు చేస్తూ కనీసం మురుగు నీరు ప్రవహించేందుకు కూడా సైడ్డ్రైన్లు నిర్మాణం చేయకపోవడం పట్ల స్థానికులు విమర్శిస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా పట్టణంలోని పలు ప్రాంతాల్లో సైడ్డ్రైన్లు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీటి కాల్వల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.







## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**- గర్భిణీ స్త్రీలకు సీమంత కార్యక్రమం**

**- అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి**

**కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



గర్భిణీ స్త్రీలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ప్రతిరోజు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి కుమారి అన్నారు. సింగరేణి మండలం పేరేపల్లి జిపిలో బుధవారం పోషణా పక్షం కార్యక్రమం నిర్వహించారుసామూహిక సీమంతం వేడుకలతో పాటువెయ్యి రోజుల గురించి తల్లులకు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తక్కువ బరువున్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాళ్ళకి ఎలాంటి ఆహారం పెట్టాలని విషయంపైతల్లులకు పలు సూచనలు చేశారుపరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుదేగమాంబ విజయ సీతారామఆయా ఆశా కార్యకర్త గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయిలో ఉండేలా తల్లిదండ్రులు ఆడపిల్లలను తీర్చిదిద్దాలి

**కారేపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



నేటి ప్రభుత్వాలు ఆడపిల్లల ఉన్నత కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు ఆడపిల్లలను ఉన్నత స్థాయిలో ఉండేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు ఎంపీడీవో సురేందర్ సిడిపిఓ దయామణి అన్నారు. సింగరేణి మండలం లో మాఇంటి మణిద్వీపం కార్యాక్రమము లో భాగంగా బుధవారం తొడితల గూడెం గ్రామములో పంతులు నాయక్ తండ లో నివసిస్తున్న పవన్ కల్యాణ్, సరిత లకు రెండవ కూతురూ జన్మించినందుకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారము అబినందించుచూ శాలువతో సన్మానించారు. కుటుంబ సభ్యులకు స్వీట్ , పండ్లు.సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలను చదివి నించి ఉన్నత స్థాయి లో ఉండునట్లు తీర్చి దిద్దవలసినదిగా తల్లి తండ్రులను కోరారు. నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారు అన్నారు. పిల్లల మనోభావాల కనుగుణంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్,ఎం.యన్ యం. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నేటి ఆడపిల్లలే రేపటి బంగారు తల్లులు

## - మండల స్పెషల్ ఆఫీసర్ సునీత

<u>*కల్లూరు. ఏప్రిల్. 16 ప్రభాతవార్త:*</u>



నేటి ఆడపిల్లలే రేపటి బంగారు తల్లులని కల్లూరు మండలం స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట ఆధ్వర్యంలో కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీరాంపురం లోని బాలింత మెరుగు పూజిత, నాగేంద్రబాబు దంపతుల గృహములో నిర్వహించిన మా ఇంటి మన దీపం కార్యక్రమంలో సునీత మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి జన్మోత్సవవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం ను బాలింతల అన్ని రంగాలలో విజయాలలో ఆడపిల్లలది అగ్రస్థానం అన్నారు.గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించడం వలన సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో మంచి విజయాలు సాధించి సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తారని అన్నారు. ఏ సి డి పి ఓ రత్తమ్మ పర్యవేక్షణలో మెరుగు పూజిత నాగేంద్రబాబు దంపతులను, కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్,ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామపంచాయతీ ఈవో నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని, అంగనవాడి టీచర్లు లిల్లీ జానీ, ప్రసన్న , రాణి,నాగమణి తదితరులు పాల్గొన్నారు

---

# ఉమాదేవి వర్ధంతికి హాజరైన మాజీ ఎమ్మెల్యే...

<u>*సత్తుపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*</u>



సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ నాయకులు వనమా శ్రీనివాసుదేవరావు(వాసు) సతీమణి స్వర్గీయ వనమా ఉమాదేవి ప్రథమ వర్ధంతి బుధవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఉమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వనమా వాసుదేవరావు కుటుంబీకులను సండ్ర పరామర్శించారు. సండ్ర తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమ మహేశ్వరావు , పార్టీ ప్రముఖులు మల్లూరు అంకం రాజు, నరకుళ్ళ శ్రీనివాసరావు,చాంద్ పాషా,గండ్ర రఘు,మేకల నరసింహారావు,మిద్దె శ్రీను,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు,మరికంటి శ్రీనివాసరావు,రామిశెట్టి కృష్ణ,వినుకొండ తదితరులున్నారు.

---

# మృతిచెందిన దేవుడు ఆంబోతుకు ఘనంగా అంత్యక్రియలు

<u>*పెనుబల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*</u>



దేవుడు ఆంబోతు అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ పెద్దలు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్లపంటకు చెందిన ఆంబోతు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైంది మంగళవారం సాయంత్రం మృతి చెందింది. బుధవారం ఉదయం గ్రామ పెద్దలు గ్రామస్తులతో కలిసి ఆంబోతుని దేవుని స్వరూపంగా భావించి ట్రాక్టర్ పై గ్రామం లోని పురవీధులు అన్ని కలయి తిరుగుతూ ఊరేగించారు. మహిళలు నీళ్ల ఆరబోస్తూ ఫలహారాలు చేశారు. మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించగా మహిళలు, పెద్దలు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కన్నీటి పర్వతం అయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఊరేగింపులో అందరూ పాల్గొని అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సూరపు రెడ్డికిరణ్ రెడ్డి , కాకా సీతారాములు, పెద్దలు కొత్తగుండ్ల అప్పారావు, గువ్వల వెంకటరెడ్డి, మరకాల నరోత్తమ రెడ్డి, ముచెర్ల శివకృష్ణ ప్రసాద్ , కాటినేని శ్రీను, పాంగళ్ల శ్రీను, దారా కృష్ణ, పరసా ,కన్నయ్య, గద్దల సత్యం,మెడి గోపయ్య, వెదుల్ల శివ, కాటినేని శివ, దనసరి గోపాలరావు, మల్లి జయరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో హైర్ బస్ డ్రైవర్

<u>*పెనుబల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*</u>



సత్తుపల్లి డిపో హైర్ బస్ డ్రైవర్ గా పనిచేస్తున్న పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన ఆర్జే ప్రకాష్ ప్రయాణికుడు పోగొట్టుకున్న రూ. 25 వేలు విలువ చేసే ఫోన్ ను తిరిగి అప్పగించి తమ నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే... బుధవారం ఖమ్మం నుండి సత్తుపల్లి వెళుతున్న టిఎస్ 04 యూడి 0666 బస్సులో కల్లూరు మండలం బోడుమల్లె గ్రామానికి చెందిన ఉప్పు గండ్ల రామకృష్ణ కల్లూరుకు ప్రయాణం చేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న రూ. 25000 చేసే మొబైల్ ను మర్చిపోయి కల్లూరులో దిగి వెళ్లిపోయాడు. తర్వాత మొబైల్ లేదు అని గమనించి టికెట్ మీద ఉన్న నెంబర్ తో డ్రైవర్ నెంబర్ ను తీసుకుని ఫోన్ చేయగా వెనుక సీటులో ఉన్న మొబైల్ ను గమనించిన డ్రైవర్ తన వద్ద ఉన్నది అని చెప్పగా సదరు ప్రయాణికుడి వద్ద ఉన్న ఆధారాలు చూపించడంతో దొరికిన మొబైల్ ను సత్తుపల్లి డిపో వద్ద అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, సుబ్బారావు సమక్షంలో ఉప్పు గండ్ల రామకృష్ణ కు అప్పగించారు. పోగొట్టుకున్న మొబైల్ తిరిగి దొరుకుతుందని అనుకోలేదని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ హైర్ బస్ డ్రైవర్ ఆర్జే ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

---

# జే.వి.ఆర్ ఓసి మేనేజర్ ను కలిసిన ఐ.ఎన్.టి.యు.సి బృందం...

## - కార్మిక సమస్యలు పరిష్కరించండి: క్రాంతి కుమార్..

<u>*సత్తుపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*</u>



కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావును బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో బుధవారంఐఎన్టీయూసీ బృందం కలిసింది . జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో వివిధ కమిటీలో నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు కాజా మొయినుద్దీన్ ( మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ) , చంద్రమోళి ( ఓల్డ్ సిహెచ్పి ఇంచార్జ్ ) , ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగేందర్రావు , జనగాం శ్రీనివాస్ , దావూద్ ( మైన్స్ కమిటీ ) సభ్యులను మేనేజర్ రాజేశ్వరరావు కు బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్ పరిచయం చేశారు . అనంతరంక్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సింగరేణిలో అత్యధికంగా ఉత్పత్తి సాధిస్తున్నటువంటి జె.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జే.వి.ఆర్ ఓసిలో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు యాక్టింగ్ ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని జే.వి.ఆర్ ఓసి అత్యధికంగా సుమారు 16 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిన క్రమంలో జే.వి.ఆర్ ఓసి లో నూతనంగా హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ శవల్స్ , డోజర్స్ , డంపర్లు , మోటార్ గ్రేడర్లు మరియు అత్యధిక కెపాసిటీ వాటర్ స్ప్రింక్లర్స్ తెప్పించాలని క్రాంతి కుమార్ కోరారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణిలో ఎక్కడ లేని విధంగా జె.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన సుమారు 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ నాయకులు రఫీ , రషీద్ , బాలకృష్ణ , మురళి , కిషన్ రావు , పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్ , శ్రీధర్ , అప్సర్ , శేషపు శీను , రమేష్ , చెరుకు రాజు , నరేందర్ , మోసిన్ సదానందం , హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

---




# అన్ని రంగాల్లో ఆడపిల్లలదే అగ్రస్థానం

## - మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్

<u>*పెనుబల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*</u>



విద్య, వైద్య, క్రీడారంగం తదితర అన్ని రంగాలలో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్ అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం గ్రామంలో చల్లపల్లి సాయి రామకృష్ణ రమ్య దంపతుల గృహంలో నిర్వహించిన మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో పురంధర్ మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం కార్యక్రమంలో భాగంగా న్యూ బర్న్ బేబీ సెలబ్రేషన్స్ ప్రోగ్రామును బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించే విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఎంపీడీవో అన్నపూర్ణ, కల్లూరు ప్రాజెక్టు అధికారిని నిర్మల జ్యోతి, ఉపేంద్ర , సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, పెనుబల్లి సెక్రటరీ, అంగన్వాడీ టీచర్స్ పద్మ, రాజకుమారి, కృష్ణకుమారి, రాజేశ్వరి, ఉష, లూరమ, గ్రామస్తులు పాల్గొని సాయి రామకృష్ణ రమ్య దంపతులను సన్మానించి స్వీట్ బాక్స్, ప్రశంసా పత్రం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

---

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం...

<u>*సత్తుపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*</u>



ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్ ముల్ ఖాన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీలో ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో బుధవారం మా ఇంటి మణిదీపం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వెంగళరావు నగర్ ఏరియాలోని శ్రీనివాసరావు కళ్యాణి కి, రెండవ సంతానంగా ఆడపిల్ల జన్మించినందున, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం , నానమ్మను తాతయ్యను తల్లిదండ్రులను, అభినందించుచు శాలువాతో సన్మానం చేసి స్వీటు పండ్లు మరియు సర్టిఫికెట్ మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి సిడిపిఓ కనకదుర్గ మున్సిపల్ కమిషనర్ నరసింహం చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం పిఓ కనకదుర్గతల్లిదండ్రులు ఉద్దేశించి ఆడపిల్లలను చదివించి ఉన్న తాస్థాయిలో ఉండునట్లు తీర్చిదిద్దవలసిందిగా తల్లిదండ్రులను తాతయ్య నానమ్మలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, కంటే నాగలక్ష్మి మహిళలు , అంగన్వాడీ టీచర్లు విజయమ్మ రాణి, ఉష, , హెల్త్ డిపార్ట్మెంట్ హాజరైనారు. ప్రాజెక్టు పరిధిలోని గంగారం సర్కిల్ లో గంగారం త్రీ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ పక్షం కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో బుధవారం వెయ్యి రోజుల ప్రాముఖ్యం పైకార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణీ బాలింతలో పౌష్టికాహారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించడం జరిగింది. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించి పోషణ్ పక్వాడ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సకినా బేగం భాను భయపడే స్కూల్ టీచర్ ప్రమీల తల్లులు హాజరైన వారిలో ఉన్నారు.

# నేటి నుంచి 'భూ భారతి' సదస్సులు

## -30 వరకు గ్రామ సదస్సులు

## -రైతుల అనుమానాలను నివృత్తి చేయనున్న అధికారులు

## -జిల్లా కలక్టర్, అదనపు కలక్టర్ హాజరయ్యే అవకాశం




**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్తః**

కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి' పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17వ తేదీ నుంచి నేలకొండపల్లి మండలం నందు గ్రామ సదస్సులు నిర్వహించేందుకు రెవెన్యూ అధికార యంత్రాంగం సిద్దమైంది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న 'భూ భారతి' చట్టం ప్రయోగాత్మకంగా అమలు చేసేందు గాను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాకా లోని నేలకొండపల్లి మండలంను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసింది. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా



రూపొందించిన భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం-2025 అమలు లోకి వచ్చింది. గ్రామ సదస్సులలో భూ భారతి చట్టం పై రైతులకు పూర్తి స్ధాయి అవగాహనను అధికారులు కల్పించనున్నారు. కొత్త చట్టం ప్రకారం రెవెన్యూ శాఖకు సంభందించి ఏ సమస్య, ఏ స్ధాయిలో, ఎవరి వద్ద పరిష్కారమవుతుందో అధికారులు వివరిస్తారు. ఎలా ధరఖాస్తు చేసుకోవాలి, ఎవ్వరిని సంప్రదించాలి అనే విషయాలను అధికారులు తెలియచేస్తారు. కొత్త చట్టం పై రైతులకు ఉన్న అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారు. ఈ గ్రామ సదస్సులకు జిల్లా కలక్టర్, అదనపు కలక్టర్, ఆర్‌డివో, ఇతర ఉన్నతాధికారులు హజరయ్యే అవకాశం ఉంది. 'భూ భారతి' చట్టం అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన నేలకొండపల్లి మండలంలో 23 రెవెన్యూ గ్రామాలకు గాను 37వేల 405 ఎకరాల సాగు భూమి ఉంది. సాధా బైనామాల క్రింద 3వేల 417 ధరఖాస్తులు, ధరణిలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన 150 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నెల 17వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు గ్రామ సదస్సులు జరిపి రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ ధరఖాస్తుల ద్వారా వచ్చే సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించనున్నారు. ఈ గ్రామ సదస్సుల కోసం స్ధానిక మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుతో పాటు మరొక తహసీల్దార్ స్ధాయి అధికారి తఫజుల్ హుస్సేన్ ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటు చేసారు. ఒక్కో బృందంలో ఆర్ఐ, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు మరో ఉద్యోగి ఉంటారు. గ్రామ సదస్సులు నిర్వహించి రైతులకు భూ భాంతి చట్టంపై అవగాహన కల్పించడమే కాక సమస్యల ధరఖాస్తులను స్వీకరిస్తారు. గ్రామ సదస్సుల షెడ్యూల్డ్ ప్రకారం ఈ నెల 17వ తేదీన చెరువుమాధారం, 19వ తేదీన బైరవునిపల్లి, నేలకొండపల్లి, 21వ తేదీన బుద్దారం, బోదులబండ, 22వ తేదీన కట్టుకాచారం, చందాపురం, 23వ తేదీన కొంగర, చెన్నారం, 24వ తేదీన నాచేపల్లి, గువ్వలగూడెం, 25వ తేదీన పైనంపల్లి, మండ్రాజుపల్లి, 26వ తేదీన రామచంద్రాపురం, ముజ్జుగూడెం, 28వ తేదీన అనాసాగరం, రాజేశ్వరపురం, 29వ తేదీన ఆరెగూడెం, సింగారెడ్డిపాలెం, తిరుమలాపురం గ్రామాలలో గ్రామ సదస్సులు జరుగనున్నాయి.

### -రైతులు తప్పక హజరు కావాలి

### -మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడి



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. గతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఈ చట్టం ద్వారా త్వరితగతిన పరిష్కారమయ్యే అవకాశం ఉంది. గ్రామాలలో జరిగే సదస్సులకు రైతులు తప్పకుండా హజరుకావాలని ఆయన చెప్పారు.

# తడిసిన ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## - ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఆగమాగం..

## - బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :**



ఇందిరమ్మ రాజ్యం, రైతు రాజ్యం అను పేర్లతో రైతుల మీద కపట ప్రేమ ఒలకబోస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వము నిత్యం మోసం చేస్తూనే ఉందని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఆయన బుధవారం నాయకులతో కలిసి సందర్శించారు. రైతుల ధాన్యం మొత్తం తడిసి ముద్దయిందని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ నుంచి కొనుగోళ్లు ప్రారంభించిన కేంద్రాలలో ఒక్క టార్పాలిన్ అందుబాటులో లేవని దుయ్యబట్టారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే పంటకు రక్షణ లేకుండా పోయిందని మండి పడ్డారు. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నాయకులు అందించే సుపరిపాలన ఇదేనా అని ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అన్నారు. అకాల వర్షానికి తడిచిన ధాన్యం పరిశీలించిన వారిలో పార్టీ నాయకులు పిట్టల వేణు, అడేపు మధు, నాగేశ్వరరావు, రైతులు గుండా రంజిత్ రెడ్డి, పిట్టల హనుమంతు, పిట్టల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు భూభారతి పరిష్కారం చూపనుంది

## - విలేకరుల సమావేశంలో తహసీల్దార్ కరుణశ్రీ

**కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని తహసీల్దార్ కరుణ శ్రీ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూ భారతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని ఆమె అన్నారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధీ తరహాలో భూభారతి పోర్టల్ కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈనెల 19న రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండల ప్రజలు పాల్గొనేలా ప్రచారం నిర్వహించాలని కోరారు.




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల వెల్లడి

## -సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన దాదాపు రూ.30 లక్షలు చెక్కులను ఆయన అబ్దిదారులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నారాయణరావు, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ముక్కాల రామకృష్ణ, ఆరెకట్ల గురవయ్య, ఎర్రబోయిన నరసయ్య, దండా పుల్లయ్య, ముండ్ర ప్రసాదు, అడపాల రామారావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, సూరేపల్లి రవి, గండు జానయ్య, నంబూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పుడితే వేడుక చేయాల్సిందే..

## - స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, సీడీపీవో కవిత




**కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :**

ఆడబిడ్డ పుడితే ఆ ఇంట్లో వేడుక చేయాల్సిందేనని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఐసీడీఎస్ సీడీపీవో కవిత స్పష్టం చేశారు. బుధవారం మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా చేగొమ్మ గ్రామంలో ఆడబిడ్డ పుట్టిన ఇంటిలో పండుగ నిర్వహించారు. గ్రామానికి చెందిన తాటికొండ ఇందు, వినయ్ కుమార్ దంపతులకు ఆడబిడ్డ జన్మించినందున జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలులో ఉన్నందున తల్లిదండ్రులను సన్మానించి, కేట్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు హాజరై వేడకలా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ శ్రీలత మాట్లాడుతూ ఆడబిడ్డ పుడితే వరంగా భావించాలని సూచించారు. ఆడ అయినా మగ అయినా సమానంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోతో పాటు పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం శ్రీలత, ఆశా, అంగన్వాడీ సూపర్ వైజర్, టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త ఆర్.ఓ. ఆర్. చట్టంపై
# అధికారులకు అవగాహన ఉండాలి

## రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్





*ఖమ్మం ఏప్రిల్ 16, ప్రభాత వార్త:* భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ హైస్కూల్ హెచ్ఎంగా ఉంగరాల బాధ్యతలు స్వీకరణ

## వేతనాలపై ఉన్న దృష్టి విద్యాబోధనపై లేదా..?





*తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త* తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడిగా ఉంగరాల వెంకటేశ్వర్లును నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఆగస్టు నెలలో పారుపల్లి ప్రసన్నకు మారి పదవీ విరమణ పొందడంతో ఇంఛార్జి హెచ్ఎంగా పొదిల నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరిస్తుండగా పదవ తరగతి పరీక్షలకు సంబంధించి కల్లూరు మండలం, చిన్నకోరుకొండి పాఠశాలకు నాగేశ్వరరావు కస్టోడియన్ అధికారిగా నియమితులు కాగా, రెండు రోజులు పరీక్షలకు వెళ్ళి పాఠశాలకు రాకపోవడంతో డిఈఓ ఎటు వంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయ్యారనే కారణంతో తెలుగు బోధిస్తున్న ఉంగరాల వెంకటేశ్వర్లు తాను ఇంఛార్జి హెచ్ఎంగా పనిచేస్తానని డిఈఓకు లిఖిత పూర్వకంగా ఆర్జి పెట్టుకోవడంతో ఈ మేరకు ఉత్తర్వులు అందజే శారు. ఉంగరాల విధి నిర్వహణలో నిఖచ్చిగా పనిచేస్తారనే పేరుండగా, ఓ ఉపాధ్యాయ సంఘా నికి ప్రధానబాధ్యుడిగా ఉంటూ వ్యవహరిస్తు న్నారు. కొన్ని సందర్భాల్లో మండల విద్యా విషయాల్లో కొందరు ఉపాధ్యా యులు చేస్తున్న వెకిలి చేష్టలను ఖండించారనే పేరుంది. అయితే వెంకటేశ్వర్లుకు కళాకారుడిగా కూడా పేరుంది. ఇదిలా ఉండగా నాగేశ్వరరావు సెలవుపై వెళ్ళారా.. అధికారులకు సమాచారం లేకుండా గైర్హాజర్ అయ్యారనే విషయాన్ని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో ధృవీకరించకపో వడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.

**వేతనాలపై ఉన్న శ్రద్ధ విద్యాబోధనపై లేదా..?**

తల్లాడ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో దాదాపు 60 మందికిపైగా ఉపాధ్యాయులుండగా, వారికి వచ్చే నెల జీతం రావాలంటే బిల్లులపై సంతకాలు చేయాల్సిన హెచ్ఎం లేకపోవడంతో విషయాన్ని మండల అధికారి జిల్లా అధికారికి సమాచారం ఇవ్వగా ఇంఛార్జి హెచ్ఎంగా నియమించడంలో చూపిన ఉత్సాహం కొంత మంది ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొట్టి, ఎంఆర్సి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో వేతనాలపై ఉన్న శ్రద్ధ విద్యాబోధనపై ఎందుకు చూపడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తల్లాడ పాఠశాలకు హెచ్ఎం అవసరమే. అలాగే ఉపాధ్యాయులకు నెల నెలా వేతనాలు తీసుకోవడం, వేతనాలు ఇవ్వాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దీనికి భిన్నంగా కొందరు ఉపాధ్యాయులు చేస్తున్న వెకిలి చేష్టలకు ఉపాధ్యాయ సంఘాలు కూడా సిగ్గుతో తలదించుకునే ఉండగా ఎందుకు పాఠశాలలకు వెళ్ళడం లేదో సహచర ఉపాధ్యాయులు ఆత్మవిమర్శ చేసుకునే పరిస్థితి కూడా లేదంటే వీరిని ఉపాధ్యాయులు అనాలా.. బతుకు నేర్చిన బడి పంతులు అనాలో.. అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. పేద పిల్లల కోసం బోధించే ఉపాధ్యాయుడు నెలకు లక్ష రూపాయలకు పైగా వేతనం తీసుకుంటూ పిల్లలకు పైసా కూడా ఉపయోగపడకుండా నెల నెలా వేతనం తీసుకుంటున్న ఉపాధ్యాయ సంఘాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయో.. సంఘాలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయో.. గురువు అనే పధానికి కళంకం తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరి కొంత మంది ఉపాధ్యాయులు వారి వాట్సాప్ స్టేటస్‌లో ఉపాధ్యాయులకు విద్యార్థులకు బోధించే విషయాలు పెట్టకుండా నెల నెలా వేతనంతో పాటు అదనంగా డబ్బులు ఎలా సంపాదించుకోవచ్చో స్టేటస్‌లో పెట్టుకుని ఆనందం పొందుతున్నారంటే ఉపాధ్యాయుల పనితీరుకు అద్దంపడుతోంది.

## ఐఎన్‌టీఎస్‌వో పరీక్షల్లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు



*లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:* లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీచైతన్య స్కూల్‌లోని విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఐఎన్‌టీఎస్‌వో పరీక్షల్లో ప్రతిభ చూపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఈ పరీక్షల్లో పాఠశాల నుండి మొత్తం 102 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో మొదటి బహుమతి పోలిశెట్టి మోక్షిత్‌కి ట్యాబ్ అందించారు. విద్యార్థులు గ్రాండ్ ప్రైజులు 93 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు మరియు ప్రత్యేక బహుమతులు గెలుచుకున్నారు. ఈ విజయంతో పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం జయప్రకాష్, అకడమిక్ కోఆర్డినేటర్ వెంకట్, మాధవి, జయశ్రీ లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం తరఫున చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్ డా.కె.జనార్దన్, డీన్ కోటేశ్వరి, ఇంచార్జ్ మాధవి ,విజయలక్ష్మి, ఇతర బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



*పాల్వంచ టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:* పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు గత అక్టోబర్ నెలలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటారు. 89 మంది మొదటి లెవల్‌లో ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాదిఫిబ్రవరి నెలలో జరిగిన రెండవ లెవల్ పరీక్షల్లో 75 మంది త్తీర్ణత సాధించారు. వీరిని కొత్తగూడెం జోన్ ఏజీఎం జయప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జి షమ్స్ ఇరామ్, పీపీటీ ఇంచార్జి బండారు శిరీష, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో మా ఇంటి మణిదీపం



*తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త* ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారుగూడెంలో బుధవారం మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన గోనా దీప్తిని అధికారులు స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బేడీ పడావో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి. శివ ప్రసాద్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఎసిడిపి జి. నవ్యశ్రీ, సూపర్‌వైజర్ కె. సత్యవతి, ఎఎన్ఎం విజయలక్ష్మి, రాంబాయి, గ్రామ పంచాయితీ సెక్రటరి ఎన్. వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు నాగరత్నం, వెంకట నర్సమ్మ, నాగమల్లీశ్వరి, నాగేంద్ర, ఆశా కార్యకర్తలు రాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.